






నిండా నిరాశ...!

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం 2025-26 బడ్జెట్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో టీడీపీ కూటమి ప్రభుత్వం తొలిసారిగా ప్రవేశపెట్టిన సంపూర్ణ బడ్జెట్ జిల్లాను నిండా ముంచేసిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్థిక మంత్రి పయ్యావుల రాయలసీమ ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం వల్ల ఉమ్మడి జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఉంటుందని సీమ సాగునీటి సాధన సమితి, రాజకీయ పార్టీలు, రైతు, ప్రజా సంఘాల నాయకులు ఆశించారు. కానీ జిల్లా ప్రజల ఆశలపై బడ్జెట్ నీరు చల్లింది. రూ.924 కోట్లు ఇవ్వాలని ప్రతిపాదనలు పంపితే.. కోతలు కోసి రూ.442.82 కోట్లతోనే సరిపుచ్చారు. జీతాలు, ఇతర ఖర్చులు, విద్యుత్ బిల్లులు పోను ప్రాజెక్టులు, కాలువ మరమ్మతులకు ఇచ్చింది కేవలం రూ.272.76 కోట్లు మాత్రమే. మూడు యూనివర్సిటీలకు జీతాలు, నిర్వహణ నిధులతో సరిపుచ్చారు. కర్నూలు, ఆదోని మెడికల్ కళాశాలల నిర్మాణాలకు నిధుల ఊసే లేదు. ఓర్వకల్లు పారిశ్రామికవాడకు ఏమిస్తున్నదీ బడ్జెట్‌లో లేదు. దీని వల్ల ఉమ్మడి జిల్లాకు ప్రయోజనం ఏమీ లేదని ఆర్థికవేత్తలు అంటున్నారు.

- ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రాజెక్టులపై చిన్నచూపు
- రూ.924 కోట్లు అడిగితే.. ఇచ్చింది రూ.442.82 కోట్లే
- అందులో పనులకు రూ.272.76 కోట్లు మాత్రమే
- వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువలకు నిధులు కరువే
- ఉర్దూ, క్లస్టర్ వర్సిటీ భవనాలకు పైసా లేదు
- కర్నూలు మెడికల్ కాలేజీకి 46 పీజీ సీట్లు
- 2025-26 బడ్జెట్‌లో కందనవోలుపై కనికరం చూపని కేశవ్

కర్నూలు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ ప్రాజెక్టులకు జల ద్వారమైన ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రాజెక్టులకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అరకొర కేటాయింపులతో సరిపుచ్చారు. కరువు, వలసల నివారణ లక్ష్యంగా గత టీడీపీ ప్రభుత్వంలో ఎంతో ఆర్భాటంగా పనులు ప్రారంభించిన వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ ప్రాజెక్టులకు మొండి చూపారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 9.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతోంది. ఆ స్థాయిలో నిధులు ఇవ్వకపోవడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ బడ్జెట్‌లో ప్రాజెక్టులు, కాలువలు నిర్వహణ, అసంపూర్తి ప్రాజెక్టులకు రూ.1,200 కోట్లు అవసరమని అంచనా వేస్తే.. ప్రభుత్వం సూచన మేరకు రూ.924 కోట్లకు కుదిస్తే.. ఆ నిధులైనా ఇచ్చారంటే అదీ లేదు. కేవలం రూ.442.82 కోట్లతో సరిపుచ్చారు. అందులో జీతాలు, విద్యుత్ బిల్లులు, భూ సేకరణ, ఇతర ఖర్చుల కేటాయింపులు పోను వివిధ పనులకు ఇచ్చింది కేవలం రూ.272.76 కోట్లే. అందులోనూ కుందూ విస్తరణ పనులకే రూ179 కోట్లు వెళ్తుందని ఇంజనీర్లు అంటున్నారు. ముఖ్యంగా కర్నూలు జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారు. కొత్తగా చేపట్టే రాజోలి, జొళదరాశి ప్రాజెక్టులకు రూ.40 కోట్లు అడిగితే పైసా కూడా ఇవ్వలేదు. ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్ర అన్యాయం చేశారని సీమ సాగునీటి నిపుణులు అంటున్నారు.



ఆర్డీఎస్ ఆనకట్ట

మిగతా 7వ పేజీలో

విశ్వవిద్యాలయాలకూ అంతే



జిల్లాలో విశ్వవిద్యాలయాలకు జీతాలు, నిర్వహణ నిధులతో సరిపుచ్చారు. 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయానికి కేవలం రూ.3.30 కోట్లు మాత్రమే ఇచ్చారు. అసంపూర్తి భవనాలు నిర్మాణాలు, నిర్వహణ కోసం రూ.31.26 కోట్లు అడిగితే పది శాతం కూడా ఇవ్వలేదు. క్లస్టర్ యూనివర్సిటీ శాశ్వత భవనాలు రూ.139 కోట్లతో చేపట్టారు. 2025-26 బడ్జెట్‌లో నిర్వహణ కోసం రూ.2 కోట్లు, జీతాలకు రూ.1.10 కోట్లు సహా రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు రూ.150 కోట్లు అవసరం ఉందని ప్రతిపాదిస్తే.. రూ.1.20 కోట్లతో సరిపుచ్చారు. అంటే.. ఈ ఏడాది రీసెర్చ్ లేనట్లే. రాయలసీమ వర్సిటీకి రూ.13 కోట్లు అవసరం ఉందని అడిగితే.. రూ.11.28 కోట్లు ఇచ్చారు. రాయలసీమ వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకే ఈ ఏడాది మోక్షం లేనట్లేనా..? ఇతర నిధులు ఇస్తారా? అని విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు.

ప్రాజెక్టుల వారిగా ప్రతిపాదనలు, కేటాయింపులు (రూ.కోట్లలో)

ప్రాజెక్టు	ప్రతిపాదన	2025-26 కేటాయింపు	2024-25 కేటాయింపు
శ్రీశైలం ప్రాజెక్టు	55	31.47	32.60
టీబీపీ ఎల్లెల్సీ, వేదవతి, ఆర్డీఎస్	250	30.00	13.00
కేసీ కెనాల్, కుందూ విస్తరణ	183	179.28	253.24
ఎస్సార్బీసీ కాలువ	40	5.52	46.70
రాజోలి, జొళదరాశి ప్రాజెక్టులు	40	--	--
గురురాఘవేంద్ర ప్రాజెక్టు	30	34.06	69.06
గాజులదిన్నె జలాశయం	28	11.98	11.80
68 చెరువుకుల నీటి ఎత్తిపోతలు	40	37.00	20.00
సిద్ధాపురం ఎత్తిపోతల పథకం	8	10.24	6.29
జీతాలు, ఇతర ఖర్చులు	250	103.27	108.57
మొత్తం	924	442.82	560.22

బ్రహ్మోత్సవాలకు యాగ పూర్ణాహుతి

నేటితో ముగియనున్న శివరాత్రి ఉత్సవాలు



హోమగుండంలో పూర్ణాహుతి సమర్పిస్తున్న వేదపండితులు, ఈఓ

శ్రీశైలం, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలంలో నవాహ్నిక దీక్షతో 11 రోజుల పాటు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శుక్రవారం పదో రోజుకు చేరుకున్నాయి. ఉదయం అర్చకులు, వేదపండితులు యాగ పూర్ణాహుతి, వసంతోత్సవం, త్రిశూలస్నానం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి యాగశాలలో చండీశ్వర స్వామికి ప్రత్యేక పూజాధికాలు నిర్వహించారు. తరువాత వసంతోత్సవం నిర్వహించారు. చివరగా అవబుధ స్నానం, త్రిశూలస్నానం జరిపించారు. సాయంకాలం ధ్వజావరోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాల మొదటిరోజున బ్రహ్మోత్సవ పారంభ సూచికంగా ఆలయ ప్రధాన ధ్వజస్తంభంపై ఆవిష్కరించిన ధ్వజపటాన్ని అవరోహణ చేశారు. మహాశిరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగియనున్నాయి. ఉదయం స్వామిఅమ్మవార్లకు విశేష పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం స్వామిఅమ్మవార్లకు అశ్వవాహనసేవ, ఆలయ ఉత్సవం జరిపించనున్నారు. ఆలయ ఉత్సవం అనంతరం స్వామిఅమ్మవార్లకు పుష్పోత్సవం, శయనోత్సవం నిర్వహించనున్నారు. ఈ వేడుకలో ఆలయ ఈఓ ఎం.శ్రీనివాసరావు, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు : మహాశిరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగియనున్నాయి. ఉదయం స్వామిఅమ్మవార్లకు విశేష పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం స్వామిఅమ్మవార్లకు అశ్వవాహనసేవ, ఆలయ ఉత్సవం జరిపించనున్నారు. ఆలయ ఉత్సవం అనంతరం స్వామి అమ్మవార్లకు పుష్పోత్సవం, శయనోత్సవం నిర్వహించనున్నారు.

సదస్యం..నాగవల్లి

బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి, అమ్మవార్లకు నిత్యకల్యాణ మండపంలో సదస్యం, నాగవల్లి కార్యక్రమం జరిపించారు. సదస్యం కార్యక్రమంలో వేదపండితులు వేదస్వస్తి నిర్వహించారు. వేదపండితులు చతుర్వేద పారాయణలతో స్వామిఅమ్మవార్లను స్తుతించారు. నాగవల్లి కార్యక్రమంలో మహాశివరాత్రి పర్వదినాన మల్లన్నను కల్యాణమాడిన భ్రమరాంబ అమ్మవారికి ఆగమశాస్త్రం సంప్రదాయం మేరకు మెట్టెలు, నల్లపూసలను సమర్పించారు.



చండీశ్వర స్వామికి త్రిశూల స్నానం నిర్వహిస్తున్న అర్చకులు, వేదపండితులు

‘పది’ పరీక్షలపై కలెక్టర్ సమీక్ష

కర్నూలు ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మార్చి 17 నుంచి 31వ తేదీ వరకు జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రంజిత్ బాషా పరీక్ష నిర్వాహకులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత మూడేళ్లలో జరిగిన సంఘటనల దృష్ట్యా సమస్యాత్మకంగా గుర్తించిన పరీక్ష కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కేంద్రాల్లో పరీక్షలు సజావుగా జరిగేలా పోలీసులు, తహసీల్దార్ల సహకారాలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలకు లోటు లేకుండా ముందుగానే తనిఖీలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ శామ్యూల్ పాల్, ఉప విద్యాశాఖ అధికారి హనుమంతరావు, ఎగ్జామినేషన్స్ నోడల్ ఆఫీసర్ చంద్రభూషణ్, చీఫ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు చేయూత

కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు కలెక్టరేట్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి పరిశ్రమల స్థాపనకు చేయూత ఇచ్చి ప్రోత్సాహించాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ (డీఐఈపీసీ) సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ టమోటా, ఉల్లి, మిర్చి, మిల్లెట్స్‌కు సంబంధించి ప్రాసెసింగ్ యూనిట్లు, ఇతర పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను గుర్తించి పరిశ్రమలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసకోవాలని పరిశ్రమల శాఖ, ప్రాసెసింగ్ శాఖ, ఉద్యానశాఖల అధికారులను ఆదేశించారు. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో ఎక్స్‌టర్నల్, ఇంటర్నల్ రోడ్ల నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఆదేశించారు. ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం కింద దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలన్నారు. కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధి అయ్యేందుకు వీలుగా ప్రతిపాదనలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

రూ.1.69 కోట్ల ప్రోత్సాహకాలకు ఆమోదం

పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 17 క్లయిమ్‌లకు రూ.1.69 కోట్లకు ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ కింద 8 క్లెయిమ్స్‌కు సంబంధించి రూ.77,16,239, విద్యుత్ ఖర్చు రీయింబర్స్‌మెంటు కింద 6 క్లెయిమ్స్‌కు రూ.2,61,078, వడ్డీ రాయితీ రియింబర్స్‌మెంటు కింద 2 క్లెయిమ్స్‌కు రూ.2,11,846, సేల్స్ ట్యాక్స్ రీయింబర్స్‌మెంటు కింద ఒక క్లెయిమ్‌కి రూ.86,63,428 పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం తెలిపారు. కేటగిరీల వారీగా జనరల్ కింద 5, ఎస్సీ కింద 8, ఓబీసీ కింద 4, మొత్తం 17 మందికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ ఇన్‌చార్జి జీఎం అరుణ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, ఐలా చైర్మన్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రాలయానికి నారా లోకేశ్

ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్పీ అధికారులు

6



మహానందీశా.. నమోనమః



మహానందిలో కొనసాగుతున్న రథోత్సవం

మహానంది, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మహానందిలో శుక్రవారం సాయంత్రం మహానందీశ్వరుడి రథోత్సవం వైభవంగా కొనసాగింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహానందీశ్వర స్వామి, కామేశ్వరి అమ్మవారి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. రథశాల వద్ద రథాంగ పూజ, హోమం నిర్వహించారు. ఉదయం ఆశ్వవాహనంపై స్వామి, అమ్మవారు విహరించారు. రథోత్సవం అనంతరం రాత్రి పుష్పశయనోత్సవాన్ని నిర్వహించారు. శనివారం మహా పూర్ణాహంతి, తెప్పోత్సవం నిర్వహించనున్నారు. రుద్రగుండం కోనేరులో ఉత్సవమూర్తులకు త్రిశూల స్నానం నిర్వహిస్తారు.

నిఘా నీడలో...

- నేటి నుంచి ఇంటర్ పరీక్షలు
- 69 కేంద్రాలు.. 45,325 మంది విద్యార్థులు


కర్నూలు ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే పరీక్ష కేంద్రాల నిర్వహణకు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు సర్వం సిద్ధం చేశారు. జిల్లా కేంద్రానికి ఇప్పటికే పరీక్ష ప్రశ్నపత్రాలు సరఫరా చేసి వాటిని స్ట్రాంగ్ రూములో భద్రపరిచారు. శనివారం మొదటి సంవత్సరం, 3వ తేదీ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. జిల్లా వ్యాప్తంగా 69 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలకు 45,325 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఇందులో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 23,098 మంది కాగా, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 22,227 మంది హాజరవుతున్నారు. పరీక్షలకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు టోల్ ఫ్రీ నంబర్ 08518-222047ను సంప్రదించాలని బోర్డు అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ఆర్ఐవో ఎస్‌వీఎస్ గురువయ్యశెట్టి మాట్లాడుతూ అన్ని పరీక్షా కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ఫర్నీచర్లు, విద్యుత్, ఫ్యాన్లు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేయించామన్నారు. అన్ని కేంద్రాల్లో వైద్యసిబ్బందిని నియమించామన్నారు. జిల్లాలో 7 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించామన్నారు.



ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న పరీక్షల చీఫ్ కృపాకర్

నేటి నుంచి గురు వైభవోత్సవాలు

- 6వ తేదీన రాఘవేంద్రస్వామి జన్మదిన వేడుకలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన మఠం అధికారులు



మంత్రాలయం,ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి గురు వైభవోత్సవాలకు శ్రీమఠం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. శనివారం నుంచి ఆరు రోజుల పాటు ఈ వేడుకలు జరగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేశ్, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ముఖ్య అతిథులుగా హాజరై 404వ పట్టాభిషేక మహోత్సవాలకు శ్రీకారం చుడుతారు. మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు రాష్ట్ర మంత్రులకు గురువైభవోత్సవ -2025 అవార్డులను ప్రదానం చేస్తారు. పట్టాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు తరలిరానున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు వెంకటేష్ జోషి, శ్రీపతి ఆచార్, ఐపీ నరసింహమూర్తి, మేనేజర్,ఈఈ సురేష్ కోణాపూర్, ఏఈ బద్రినాథ్ పేర్కొన్నారు.



రాఘవేంద్రస్వామి మఠం మహా ముఖద్వారం



చుక్కలు చూపుతున్నారు..!

కర్నూలు కలెక్టరేట్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): **రైతులు, భూ యజమానులకు అధికారులు చుక్కలు చూపుతున్నారు. సమస్యను పరిష్కరించాల్సిందిపోయి కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతున్నారు. క్లియరెన్స్ అయిన భూములను మళ్లీ పెండింగ్‌లో పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీంతో రైతులు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. కర్నూలు జిల్లాలో చుక్కల భూములు (ఆర్‌వోఆర్, ఆర్‌హెచ్ రికార్డులు ఉన్న భూములు) సమస్యలైతే మరింత ముదిరిపోతున్నాయి. కోర్టులతోపాటు ప్రభుత్వం ఈ భూములను పట్టా భూములుగా పరిగణించాలని స్పష్టంగా పేర్కొన్నా జిల్లా అధికారులు మాత్రం ఆ దిశగా ముందుకు సాగడం లేదు. ఫలితంగా భూ యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారు.**

- పట్టా భూములుగా పరిగణించాలని ఉత్తర్వులు
- అయినా పట్టని అధికారులు
- భూ సమస్యలతో నలిగిపోతున్న రైతులు
- వెయ్యికి పైగా ఎన్‌వోసీ ఫైళ్లు పెండింగ్
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న బాధితులు
- పట్టించుకోని అధికారులు

ఎన్‌వోసీ కోసం మూడంచెల విధానం

రెవెన్యూ శాఖ నిబంధనల ప్రకారం ఎన్‌వోసీ (నో అబ్జక్షన్ సర్టిఫికెట్) పొందాలంటే మూడంచెలుగా ఫైల్ ముందుకు కదలాలి. ముందుగు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అక్కడి నుంచి ఫైల్‌ను ఆర్‌డీవో కార్యాలయానికి పంపుతారు. చివరగా రెవెన్యూ కార్యాలయానికి ఫైళ్లు వెళ్లాల్సి ఉంటుంది. అయితే ఇలాంటి ఫైళ్లు జిల్లా రెవెన్యూ కార్యాలయం వరకు వెళ్లి ఇక్కడ పేరుకుపోతున్నట్టు తెలుస్తోంది. ఒక్క జిల్లా రెవెన్యూ కార్యాలయంలోనే వెయ్యికి పైగా ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నట్టు సమాచారం.

ప్రభుత్వ భూమిగా నమోదు చేశారు



ఈ రైతు పేరు తిరుపతయ్య. నూతనపల్లె గ్రామంలోని 196 సర్వే నెంబరులో 5 ఎకరాల 90 సెంట్లు భూమి ఉంది. ఈ భూమికి సంబంధించి 2011లో ఎన్‌వోసీ తీసుకున్నారు. ఆ తర్వాత భూమి ఆన్‌లైన్‌లో తన పేరు మీదకు మారింది. అయితే ఇటీవల జరిగిన రీసర్వేలో ప్రభుత్వం భూమిగా ఆన్‌లైన్ నమోదు చేశారు. దీంతో ఆ రైతు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని తన వద్ద ఉన్న పత్రాలన్నీ సమర్పించి న్యాయం చేయాలని కోరాడు. అయినప్పటికీ నేటికీ సమస్య పరిష్కారం కాలేదు. దీంతో ప్రతిరోజూ తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగడం ఆయన పనిగా మారింది. ఒకవేళ తహసీల్దార్ కార్యాలయంలో ఫైల్ కదిలినా సదరు భూ యజమాని మళ్లీ ఆర్డీవో కార్యాలయం, కలెక్టరేట్ చుట్టూ తిరగక తప్పని పరిస్థితి.

డీఎల్ఎస్‌సీ కమిటీ ఏం చేస్తోంది..?

భూ సమస్యల పరిష్కారానికి డిస్ట్రిక్ట్ లెవెల్ స్క్రూటీని కమిటీ (డీఎల్ఎస్‌సీ) సమావేశాలు జరిపి తగిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. అయితే డీఎల్ఎస్‌సీ కమిటీ పని చేస్తుందా లేదా అన్నట్టుగా పరిస్థితి ఉంది. ఫైళ్లు పేరుకుపోతున్నా డీఎల్ఎస్‌సీ కమిటీ ఏం చేస్తోందని పలువురు రైతు సంఘం నాయకులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి నెలా సమీక్ష జరపాల్సిన నిబంధన ఉన్నా నాలుగైదు ఫైళ్లను మాత్రమే పరిశీలించి సమావేశాలు ముగించేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అదికూడా తమకు అనుకూలమైన ఫైళ్లను మాత్రమే పరిశీలించి మిగతా వాటిని పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

అధికారుల నిర్లక్ష్యంతో అవస్థలు

చాలా మంది రైతులు, భూ యజమానులకు భూ రికార్డులపై సరైన అవగాహన ఉండదు. ఆర్‌వోఆర్, ఆర్‌హెచ్, ఆర్ఎస్సార్, అడంగల్, వన్‌బీ, వెబ్‌ల్యాండ్ వంటి వాటి గురించి తెలియని వారు చాలా మంది ఉన్నారు. అందులోనూ నిరక్షరాస్యులకు తమ భూములను ఆన్‌లైన్‌లో చెక్ చేసుకోవడం కూడా రాదు. దీంతో రీసర్వేలో చివరకు వారి పేర్లే లేకుండా పోతున్నాయి. ఎప్పటికో విషయం తెలిసి రెవెన్యూ అధికారుల వద్దకు వెళితే అక్కడ స్పందించేవాడే కరువు. దీనికితోడు కొన్ని గ్రామాల్లో వీఆర్వోలే సమస్యలు సృష్టిస్తున్నట్టు తెలుస్తోంది. డబ్బుల కోసం ఉన్న భూములు లేనట్టుగా లేనివి ఉన్నట్టుగా రికార్డులు తయారు చేసి కొత్త చిక్కులు తెచ్చి పెడుతున్నారు.

వినతులన్నీ భూ సమస్యలపైనే..

ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే వినతుల్లో ఎక్కువ శాతం భూ సమస్యలపైనే వస్తున్నట్టు తెలుస్తోంది. దీన్నిబట్టి రెవెన్యూలో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలపైనే ఎక్కువ అర్జీలు వస్తున్నాయని చెప్పిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇదిలా ఉంటే స్థానిక తహసీల్దార్ కార్యాలయాల్లో సమస్య పరిష్కారంగాక జిల్లా కేంద్రానికి రావడానికి చాలా మంది వ్యయప్రయాసలకు గురవుతున్నారు. ఆదోని, ఆలూరు, మంత్రాలయం, పత్తికొండ, ఎమ్మిగనూరు నియోజకవర్గాల భూ యజమానులు జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగించలేక ఇబ్బంది పడుతున్నారు. తమ భూముల సమస్యలు పరిష్కరించుకోలేక అల్లాడిపోతున్నారు.

రెవెన్యూ రికార్డుల తప్పిదాల వల్ల

రెవెన్యూ రికార్డుల తప్పిదాల వల్ల పిల్లల చదువు, పెళ్లిళ్ల కోసం భూమి అమ్ముకోవాలంటే రిజిస్ట్రేషన్లు చేయించలేని పరిస్థితి. కొందరికి ఎన్‌వోసీలు ఉన్నా అడంగల్ రికార్డుల్లో భూమి స్వభావ మార్పు జరగడం లేదు. వాటిని జాయింట్ కలెక్టర్ లాగిన్ ద్వారా మాత్రమే మార్పు సాధ్యపడుతుండటంతో మళ్లీ తహసీల్దార్, ఆర్డీవో, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. అధికారుల స్పందన లేకపోవడంతో ముడుపులు చెల్లించక తప్పని పరిస్థితి. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ప్రతి నెలా పూర్తి స్థాయిలో డీఎల్ఎస్‌సీ సమావేశాలు నిర్వహించి పెండింగ్ ఫైళ్లను పరిష్కరించాల్సి అవసరం ఉంది.

కోర్టు నుంచి వచ్చిన ఫైల్స్ మాత్రమే పరిష్కరిస్తున్నారు



రైతుల చుక్కల భూముల సమస్యలను అధికారులు పరిష్కరించకుండా నిర్లక్ష్య ధోరణిలో ఉన్నారు. కోర్టు నుంచి వచ్చిన ఫైల్స్‌ను మాత్రమే పరిష్కరిస్తున్నారు. అది కూడా నెలలో 4 లేదా 5 మాత్రమే క్లియర్ చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం నుంచి అనేక ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. దాదాపు నాలుగు సంవత్సరాలు పైగా అయింది. రైతులు భూమిని సాగు చేసుకోలేక, విక్రయించలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.

- వీవీ నాయుడు, రాయలసీమ యువజన పోరాట సమితి అధ్యక్షుడు



చుక్కల భూములను పరిష్కరిస్తాం



గతంలో ఎన్‌వోసీ ఉండి అన్ని డాక్యుమెంట్లు ఉన్న రైతులు తహసీల్దార్లను కలవాలి. వారి ద్వారా తమ అర్జీలను పంపిస్తే చుక్కల భూముల సమస్యలు పరిష్కరిస్తాం. రైతులు భూ సమస్యలను తొలగించడానికి కృషి చేస్తున్నాం.

- డీఆర్వో వెంకట నారాయణమ్మ

రాఘవేంద్రుడి సన్నిధిలో కర్నాటక హైకోర్టు జడ్జి



శ్రీమఠంలో ప్రదక్షిణలు చేస్తున్న హైకోర్టు జడ్జి సీఎం జోషి

మంత్రాలయం, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కుటుంబ సమేతంగా కర్ణాటక రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ సీఎం జోషి, అమరావతి అడిషనల్ ఎస్పీ వినోద్‌కుమార్ శనివారం రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు. మహాముఖ ద్వారం వద్ద మఠం మేనేజర్లు వెంటేష్ జోషి, శ్రీపతి ఆచార్, సురేష్ కోనాపూర్, ఐపీ నరసింహ మూర్తి ఘనంగా స్వాగతం పలికారు. వారు గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పూజలు చేశారు. అనంతరం మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు మెమెంటో, శేష వస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. వీరి వెంట తహసీల్దార్ ఎస్.రవి, అనంతస్వామి, సీఐ రామాంజులు, ఎస్ఐ శివాంజల్ పాల్గొన్నారు.


రూ.2 కోట్లతో సంస్కృత పాఠశాల కారిడార్

- నేడు ప్రారంభించనున్న మంత్రి లోకేశ్
- సుందరంగా తీర్చిదిద్దిన శ్రీమఠం అధికారులు

మంత్రాలయం, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో రూ.2 కోట్లతో నిర్మించిన శ్రీగురు సార్వభౌమ సంస్కృత పాఠశాల కారిడార్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. శనివారం గురు వైభవోత్సవాలకు ముఖ్య అతిథిగా వస్తున్న ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌తో పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించనున్నారు. గత నాలుగు నెలల్లో శ్రీమఠం నుంచి రూ.1.50 కోట్లుతో, బెంగుళూరు చెందిన శంకర్ ఎలక్ట్రికల్ రూ.50 లక్షల విరాళంతో సుందరంగా నిర్మించారు. ఎంటీఆర్ దగ్గర నుంచి ఆధ్యాత్మిక కేంద్రం వరకు 560 అడుగుల పొడవు, 44 అడుగుల వెడల్పుతో రోడ్డు మధ్యన డివైడర్ నిర్మించి సుందరంగా తీర్చిదిద్దారు. మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల ఆదేశాల మేరకు మఠం ఏఏవో మాధవశెట్టి, మఠం మేనేజర్లు వెంకటేష్‌జోషి, శ్రీపతాచార్, మేనేజర్, ఈఈ సురేష్ కోనాపూర్, ఏఈ బద్రినాథ్, శ్రీహరి, వర్క్ ఇన్‌స్పెక్టర్ గురురాజు దగ్గరుండి అందంగా తీర్చిదిద్దారు. ఈ కారిడార్‌ను మంత్రి నారా లోకేశ్ ఆరంభిస్తారు. ఈ కారిడార్‌తో మంత్రాలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనుంది.

బ్యాంకులను లాభాల బాట పట్టించండి

జాయింట్ కలెక్టర్ బి.నవ్య



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ బి.నవ్య

కర్నూలు అగ్రికల్చర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకును, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను లాభాలబాట పట్టించాలని జాయింట్ కలెక్టర్ ఇన్‌చార్జి అన్నారు. శుక్రవారం కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఉన్న కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల చైర్‌పర్సన్లు, సీఈవోలు, సహకార శాఖ, డీసీసీబీ బ్యాంకు అధికారుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ సమితి 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంఘంగా ప్రకటించిందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లా సహకార బ్యాంకు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను లాభాల బాట పట్టించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండేలా కృషి చేద్దామని స్పష్టం చేశారు. ఈ ఘనత సాధించేందుకు సహకార బ్యాంకు సంఘాల పరిధిలో ప్రతి నెలా వివిధ కార్యక్రమాలను నిర్వహించుకొని సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. ఈ సంవత్సర కాలంలో వివిధ ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకొని ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి విజయం సాధించాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామాంజనేయులు, బ్యాంకు ముఖ్య నిర్వహణాధికారి విజయకుమార్, జనరల్ మేనేజర్ రామాంజనేయులు, డిప్యూటీ జనరల్ మేనేజర్లు ఉమామహేశ్వర రెడ్డి సునీల్ కుమార్, బీవీ నాగిరెడ్డి, బీపీడీఎం సహీదా సుల్తాన్, సీఈవోలు, సంఘాల పర్సన్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

నేడు మంత్రాలయానికి నారా లోకేశ్



హెలిప్యాడ్ వద్ద పర్యటనా ఏర్పాట్లను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, మీనాక్షి నాయుడు, కేతః ప్రభాకర్, సోమిశెట్టి, రాఘవేంద్ర రెడ్డి



మంత్రాలయం, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి గురు వైభవోత్సవాల ప్రారంభోత్సవానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ రానున్నారు. ఈమేరకు పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు శుక్రవారం పర్యవేక్షించారు. మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు, జాయింట్ కలెక్టర్ బి.నవ్య, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆదోని, మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జిలు మీనాక్షినాయుడు, రాఘవేంద్ర రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు యాదవ్, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి సాయిబాబా, టీబీ డ్యాం చైర్మన్ టిప్పుసుల్తాన్, డీఎస్పీ ఉపేంద్రబాబు భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. హెలిప్యాడ్ మైదానంలో పాల్గొనే వీఐపీలు, స్వాగతం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఉపేంద్రబాబు, సీఐ రామాంజులు, ఎస్ఐ శివాంజల్, తహసీల్దార్ ఎస్.రవి, టీడీపీ మండల కన్వీనర్ పన్నగ వెంకటేశ్, నాయకులు అమర్నాథ్ రెడ్డి, అశోక్ రెడ్డి, వరదరాజు ఉన్నారు.

ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్పీ, అధికారులు

ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్పీ

మంత్రాలయం గురు వైభవోత్సవాల ప్రారంభానికి ముఖ్య అతిథిగా వస్తున్న మంత్రి నారా లోకేశ్ పర్యటన వల్ల భక్తులకు ఇబ్బంది కలగకుండా బందోబస్తు నిర్వహించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం లోకేశ్ పర్యటనకు హెలిప్యాడ్, మధ్వమార్గ్ కారిడార్, విజయవిఠల్ ప్రధాన రహదారి, రూట్ ప్రోగ్రాంను పరిశీలించారు. లోకేశ్ పర్యటన ఏర్పాట్లలో పోలీసులు నిర్లక్ష్యంగా ఉండవద్దని అన్నారు. హెలిప్యాడ్ నుంచి రాఘవేంద్రస్వామి మఠం వరకు పక్కా ప్రణాళికతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



మధ్వమార్గ్ కారిడార్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

ఘనంగా ప్రారంభమైన రోజా దర్గా ఉరుసు



గంధం ఉత్సవంలో పీఠాధిపతి సయ్యద్ షా దాదాబాషా ఖాద్రి

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కర్నూలు నగరం సుంకేసుల రోడ్డులోని ప్రాముఖ్యతగల రోజా దర్గాలో హజ్రత్ సయ్యద్ షా ఇస్హాక్ సనావుల్లా ఖాద్రి 535వ ఉరుసు మహోత్సవాలు శుక్రవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మహోత్సవాలకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతోపాటూ కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెంది బాబా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే దర్గాలో ముస్లింలతో పాటు హిందూ భక్తులు విచ్చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కొబ్బరికాయలు, పూలు, చాదర్‌లు సమర్పించుకున్నారు. శుక్రవారం రాత్రి ఉరుసు మహోత్సవాల్లో భాగంగా గంధం ఉత్సవం నిర్వహించారు. రోజా వీధిలోని దర్గా పీఠాధిపతి సయ్యద్ షా దాదాబాషా ఖాద్రీ గృహం నుంచి భక్తులు ఊరేగింపుగా సందల్ ముఖద్దస్ (గంధం) తీసుకొని దర్గాకు చేరుకున్నారు. ఈ భారీ ఊరేగింపులో భక్తులు బాణసంచా కాలుస్తూ, మంగళ వాయిద్యాలతో, యువత సందడి చేశారు. అనంతరం పీఠాధిపతి ఆధ్వర్యంలో దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

నేర నియంత్రణకు కృషి చేయండి

- పెండింగ్ కేసులను తగ్గించాలి
- నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు క్రైం, పిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్క పోలీసు నేర నియంత్రణకు కృషి చేయాలని, పెండింగ్ కేసులను తగ్గించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో వ్యాస్ ఆడిటోరియంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో ఆయన నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కర్నూలు, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌లలో దీర్ఘకాలికంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి సమీక్షించారు. పోలీసు స్టేషన్ల వారీగా కేసుల పెండింగ్‌కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. గ్రేవ్ కేసులు, యూఐ కేసులు, హత్యలు, రోడ్డు ప్రమాదాలు, పోక్సో కేసులు, మిస్సింగ్ కేసులు, ఎస్సీ, ఎస్టీ కేసులు, డ్రంకెన్ డ్రైవ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏదైనా విషయంపై పోలీసు అధికారులను వివరాలు అడిగినప్పుడు సరైన సమాచారం ఇవ్వాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలతోపాటు పోలీసు సిబ్బంది కూడా ప్రతి ఒక్కరూ బైక్ నడిపేటప్పుడు లైసెన్సులు, హెల్మెట్లు కలిగి ఉండాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో తనిఖీలు చేయాలన్నారు. సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎప్పటికప్పుడు పెండింగ్ కేసుల వివరాలను టెలి కాన్ఫరెన్స్‌లో అడిగి తెలుసుకుంటామన్నారు. పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. సమావేశంలో అడిషినల్ ఎస్పీ అడ్మిన్ జి.హుశేన్‌పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డీఎస్పీలు జే.బాబు ప్రసాద్, కె.శ్రీనివాసాచారి, హేమలత, బాస్కర్‌రావు, ట్రైనీ డీఎస్పీ ఉషశ్రీ, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

వైభవంగా బుగ్గ రామేశ్వరుని రథోత్సవం

- భారీగా తరలి వచ్చిన భక్తజనం
- శివ నామస్మరణతో మార్మోగిన క్షేత్రం
- భారీగా పోలీసు బందోబస్తు



అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, పరిటాల శ్రీరామ్



అమ్మవారిని తీసుకువస్తున్న పరిటాల శ్రీరామ్, గౌరు జనార్దన్ రెడ్డి



కాల్వబుగ్గలో రథాన్ని లాగుతున్న భక్తులు

ఓర్వకల్లు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కాల్వబుగ్గ రామేశ్వరస్వామి సన్నిధిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం బుగ్గ రామేశ్వరుని రథోత్సవం రమణీయంగా సాగింది. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి ఆయన తనయుడు గౌరు జనార్దన్ రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు, నంద్యాల టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, అనంతపురం టీడీపీ యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరు శివునికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన చేసి మొక్కులు తీర్చుకున్నారు. రథానికి పూజలు చేసి ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ప్రారంభించారు. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహించి, నందికోల సేవ, భాజభజంత్రీలు, మంగళ వాయిద్యాలతో ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగించారు. భక్తజనంతో శివనామస్మరణతో ఆలయ ప్రాంతం మార్మోగింది. కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఓర్వకల్లు ఎస్ఐ సునీల్ కుమార్ గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విద్యాసాగర్, ఫెస్టివల్ కమిటీ సభ్యులు కాటినేని నారాయణ, కాకి దేవేంద్ర, పెద్ద మల్లయ్య, మాత్య నాయక్, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

నిండా.. నిరాశ..!



ఆదోని, కర్నూలు మెడికల్ కాలేజీల ఊసే లేదు

(5వ పేజీ తరువాయి)

రాష్ట్రంలో పలు నూతన మెడికల్ కాలేజీలకు భారీగా నిధులు ఇచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వం జిల్లాలో కర్నూలు మెడికల్ కాలేజీ అధునికీరణ, ఆదోని మెడికల్ కాలేజీ నిర్మాణాల ఊసే లేదు. రూ.930 కోట్లతో చేపట్టిన ఈ కళాశాల పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. అయితే.. కర్నూలు మెడికల్ కళాశాలకు అదనంగా 46 పీజీ సీట్లు మంజూరు చేశారు. వీటితో కలిపితే పీజీ సీట్లు 175కు చేరింది. పీజీ సీట్లతో పాటు మౌలిక వసతులకు రూ.12-15 కోట్లు నిధులు కేటాయింపులు చేశారు. అదే క్రమంలో నంద్యాల మెడికల్ కాలేజీ నిర్వహణ, ఇతర ఖర్చులకు దాదాపు రూ.75-80 కోట్లు కేటాయింపులు చేశారు.

ఆర్థిక ఇబ్బందుల్లోనూ అభివృద్ధికి బాటలు



రాష్ట్రాన్ని గత వైసీపీ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసింది. ఆర్థిక అగాథంలోకి నెట్టేసింది. సీఎం చంద్రబాబు విజన్, పాలన దక్షతతో అభివృద్ధికి బాటలు వేసే బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పక్కాగా అమలు చేయాలని.. సూపర్ సిక్స్ వరాలను పేదలకు అందించేలానే సంకల్పంతో ఈ బడ్జెట్ రూపొందించారు. పరిశ్రమల శాఖకు రూ.3,156 కోట్ల బడ్జెట్ కేటాయించారు.

- టీజీ భరత్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి

రాష్ట్ర ప్రగతికి ఊతమిచ్చేలా బడ్జెట్



బనగానపల్లె, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రగతికి ఊతమిచ్చేలా రాష్ట్ర బడ్జెట్ ఉంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇవ్వడం మంచి పరిణా మం. అభివృద్ధి, సంక్షేమం కలబోతగా బడ్జెట్‌ను రూపొందించారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులు ఉండడం సంతోషకరం. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు నిధులు కేటాయించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దశగా బడ్జెట్ ఉంది. సూపర్‌సిక్స్ అమలులో ప్రభుత్వ చిత్తశుద్ధి బడ్జెట్‌లో కనిపిస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రవాణాశాఖతో కలసి రహదారులు, భవనాల శాఖకు రూ.8,785కోట్లు కేటాయించారు. రహదారులు, వంతెనల పునర్ని ర్మాణం ప్రాజక్టుల కింద 2,522 కిలోమీటర్ల విస్తరణ పనులు, 464 వంతెనల నిర్మాణ పనులు త్వరలో చేపడతాం.


- బీసీ జనార్దన్‌రెడ్డి, రోడ్లు భవనాలు, పెట్టుబడుల శాఖ మంత్రి

అందరికీ అభివృద్ధి ఫలాలు అందించే బడ్జెట్



కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంతో పాటు మేనిఫెస్టోలోని హామీల అమలుకు అధిక ప్రాధాన్యమిచ్చింది. సూపర్ సిక్స్ పథకాల్లో భాగమైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పింఛన్లకు బడ్జెట్‌లో నిధులు కేటాయిం చడం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి బడ్జెట్ ప్రాధాన్యమిచ్చింది. **- ఎంపీ బస్తిపాటి నాగరాజు**


మైనార్టీలకు అండగా కూటమి బడ్జెట్



మైనార్టీలకు కూటమి బడ్జెట్ 2025-26లో అదనంగా రూ. 1058 కోట్లు కేటాయించి అండగా నిలిచింది. ఇతర శాఖల నుంచి మైనార్టీ సబ్ ప్లాన్ ద్వారా కూడా మైనార్టీలు లబ్ధి పొందేలా ప్రభుత్వం రూ. 2512 కోట్లు కేటయించింది. 2024-25లో ఇదే సబ్ ప్లాన్ ద్వారా రూ. 1568 కోట్లు, తాజా బడ్జెట్‌లో వాటికి అదనంగా రూ. 944 కోట్లు కేటాయించింది. గతంలో ఎన్నడే లేని విధంగా వివిధ రూపాల్లో కూటమి ప్రభుత్వం రూ. 5434.98 కోట్ల బడ్జెట్ కేటాయించడంతో మైనార్టీ ప్రజలందరూ ఆనందంగా ఉన్నారు.

- రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్

ప్రజల ఆకాంక్షలు తీర్చే బడ్జెట్ ఇది



సీఎం చంద్రబాబు, ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ రూపకల్పన చేశారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం చంద్రబాబు ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం. బీసీల సంక్షేమానికి, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేశారు. రైతులకు కొండంత భరోసా కల్పించారు. **- పి. తిక్కారెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు**

గుండ్రేవుల ఊసెత్తని కేశవ్..

కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల ప్రాణాధారమైన తుంగభద్ర నదిపై 20 టీఎంసీల సామర్థ్యంతో గుండ్రేవుల జలాశయం నిర్మాణం బడ్జెట్‌లో ఊసే లేదు. 2019 ఫిబ్రవరిలో నాటి చంద్రబాబు ప్రభుత్వం రూ.2,980 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతి ఇచ్చారు. తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అంతర్ రాష్ట్ర సమస్య అంటూ కోల్డ్ స్టోరేజీలో నెట్టేసింది. మళ్లీ టీడీపీ కూటమి ప్రభుత్వం రావడంతో గుండ్రేవులపై ఆశలు చిగురించాయి. బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దీని ఊసే ఎత్తలేదు. అలాగే.. ఆలూరు, ఆదోని, మంత్రాయలం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో 1.40 లక్షల ఎకరాలకు సాగు, పలు గ్రామాలకు తాగునీరు ఇచ్చి కరువు, వలసలు నివారణ లక్ష్యంగా గత టీడీపీ ప్రభుత్వంరూ.4 వేల కోట్లలో వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ ప్రాజెక్టులకు మొండి చేయి చూపడంతో కరువు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసంపూర్తిగా ఆగిపోయిన గాజులదిన్నె ప్రాజెక్టు సామర్థ్యం పెంపు పనులకు దాదాపుగా రూ.48 కోట్లు పెండింగ్ బిల్లులు ఉన్నాయి. మరో రూ.40 కోట్లకు పైగా నిధులు అవసరం కాగా.. కేవలం రూ.11కోట్లు ఇచ్చారు. పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో అదనంగా 60 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే హంద్రీనీవా పత్తికొండ రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువ నిధులు ఇవ్వలేదు. అనంతపురం, చిత్తూరు జిల్లాలకు కృష్ణా జలాలు తీసుకెళ్లడానికి ప్రధాన కాలువ విస్తరణకు మాత్రమే పెద్దపీట వేశారు.

హామీ విస్మరించారు



టీడీపీ కూటమి బడ్జెట్ నిరాశా జనకంగా ఉంది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు అరకొర నిధులు ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు దిశగా ఎలాంటి ప్రతిపాదనలు లేకపోవడం దారుణం. రాయలసీమ ప్రాజెక్టులకు అరకొర నిధులతో సరిపుచ్చారు. చిత్తశుద్ధి లేని బడ్జెట్ ఇది.

- డి. గౌస్‌దేశాయి, సీపీఎం జిల్లా కార్యదర్శి, కర్నూలు

జిల్లాకు తీరని అన్యాయం



ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లాకు తీరని అన్యాయం చేశారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను విస్మరించారు. రూ. 3,22,359 కోట్ల బడ్జెట్‌లో సూపర్‌సిక్స్ పథకాలకు కొంత ప్రాధాన్యత ఇచ్చినా.. పెండింగ్ ప్రాజెక్టులను విస్మరించారు. వేదవతి, ఆర్డీఎస్ ప్రాజెక్టులను పట్టించుకోలేదు. గుండ్రేవుల ఊసే ఎత్తలేదు.

- బి.గిడ్డయ్య, సీపీఐ కర్నూలు జిల్లా కార్యదర్శి

ప్రజలకు అదనపు భారం..



బడ్జెట్ పేదలపై అదభారం మోపింది. పోలవరజాతీయ ప్రాజెక్టును మినయిస్తే.. వ్యవసాయ రంగానికి ఆశించిన స్థాయిలో నిధులు కేటాయించలేదు. రైతులు, కౌలు రైతులకు బడ్జెట్ ఏమాత్రం సమజంసంగా లేదు. కొత్త జిల్లాల వారిగా అభివృద్ధిపై దృష్టి పెట్టలేదు. ఇది రైతు, వ్యవసా య, ప్రజా వ్యతిరేక బడ్జెట్.

- రంగ నాయుడు, సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి

అందరికీ అభివృద్ధి ఫలాలు..



శిరివెళ్ల, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ అభివృద్ధి ఫలాలు అందేలా బడ్జెట్ ప్రకటించారు. గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కుదేలు చేస్తే నేడు కూటమి ప్రభుత్వం కొత్త ఊపిరి పోసింది. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, దీపం పథకాలకు తగినన్ని నిధులు కేటాయించారు. అన్ని రంగాల వారికి సంతృప్తినిచ్చేలా బడ్జెట్ ఉంది.

- డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి

అంతా అంకెల గారడీ



2025-26 బడ్జెట్ బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలతో పాటు రైతులు, నిరుద్యోగులకు మేలు చేసేలా లేదు. ఇది కేవలం అంకెల గారడీ మాత్రమే. ఎన్నికల హామీలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించి సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టింది. అన్నదాత సుఖీభవ పథకానికి కేవలం 6300 కోట్లు కేటాయించడం దారుణం.

- లక్ష్మీ నరసింహాయాదవ్, డీసీసీ అధ్యక్షుడు, నంద్యాల

తుంగభద్ర బోర్డుకు కాంట్రాక్టర్ల కరువు తీరేలా..!

తుంగభద్ర ప్రాజెక్టు బోర్డులో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ రంగు పూసుకున్న బళ్లారి స్థిర పడిన ఓ బడా కాంట్రాక్టర్‌కు ప్రయోజనం చేకూర్చేలా ఇష్టారాజ్యం టీబీపీ ఎల్లెల్సీ లైనింగ్ పనులు చేశారు. ఎఫ్ఆర్‌బీఎం యాక్టుకు లోబడి బడ్జెట్ ఆమోదం మేరకే లైనింగ్ పనులు చేయాలి. ఇందుకు విరుద్ధంగా వైసీపీ హయాంలో నిబంధనలు తుంగలో కలిపేసి ఇష్టారాజ్యంగా పనులు చేశారు. నాడు కర్నూలు, అనంతపురం జిల్లాల్లో వైసీపీ ముఖ్య నాయకులకు పెద్దఎత్తున వాటాలు అందాయనే ఆరోపణలు ఉన్నాయి. టీడీపీ కూటమి ప్రభుత్వం రాగానే అక్రమాలపై సెంట్రల్ విజిలెన్స్ అధికారులతో విచారణ చేయిస్తారని భావించారు. ఇందుకు విరుద్ధంగా టీడీపీ ప్రభుత్వం రాగానే గతేడాది రూ.315 కోట్లకు పైగా నిధులు ఇస్తే.. ఈ బడ్జెట్‌లో పెండింగ్ బిల్లుల కోసం రూ.299 కోట్లు నిధులు కేటాయించడం వెనుక అంతర్యమేమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

అంకెల గారడీ బడ్జెట్ ఇది

యవతరాన్ని నిరుత్సాహం పరిచిన బడ్జెట్ ఇది. అంకెల గారడీ తప్ప రాయలసీమకు పెద్దగా ఉపయోగం లేదు. నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించలేదు. విద్యా రంగానికి కేవలం 11 శాతమే ఇచ్చారు. నైపుణ్య అభివృద్ధికి రూ.1,228 కోట్లు, యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖలకు రూ.469 కోట్లు కేటాయించడం చూస్తే నిరుద్యోగ యువతపై చిత్తశుద్ధి ఎంత ఉన్నదీ తెలుస్తున్నది. **- నక్కీ లెనిన్‌బాబు, ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి**

బాబు విజన్ బడ్జెట్



వైసీపీ ఐదేళ్ల పాలన తర్వాత సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పెట్టిన ఈ బడ్జెట్ గత ఆర్థిక విధ్వంసానికి దిద్దుబాటు బడ్జెట్. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన మాటకు కట్టుబడి సంతృప్తకరమైన బడ్జెట్‌ను ప్రవేశ పెట్టింది. అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చిన వందేళ్ల తర్వాత దేశం ఎలా ఉండాలనే ఆలోచనతో చంద్రబాబు రూపొందించిన స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్‌కు ప్రతిరూపంగా రాష్ట్ర బడ్జెట్ ఉంది.

- డాక్టర్ పార్థసారథి, ఆదోని ఎమ్మెల్యే



ఆదోనిలో నిలిచిపోయిన మెడికల్ కళాశాల పనులు

పరీక్షల భయంతో విద్యార్థిని ఆత్మహత్య

మద్దికెర, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): పరీక్షల భయంతో కె.స్వాతి (16) అనే విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన మద్దికెరలో శుక్రవారం చోటు చేసుకుంది. మద్దికెరలోని రామ్‌నగర్ కాలనీకి చెందిన కురువ మల్లికార్జున, రామేశ్వరమ్మ దంపతుల రెండో కూతురైన స్వాతి అనే విద్యార్థిని స్థానిక శ్రీవిద్యాసాయి ప్రైవేటు కళాశాలలో ఇంటర్ బైపీసీ ప్రథమ చదువుతోంది. అయితే.. ఆ విద్యార్థినికి ఆరోగ్యం సహకరించకపోవడంతో గత మూడు నెలలుగా కళాశాలకు సరిగా వెళ్లడం లేదు. శనివారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలు ఎలా రాయాలన్న ఆందోళనతో, రాయకపోతే కుటుంబ సభ్యులు ఏమైనా అంటారేమోనన్న భయంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ విజయకుమార్ నాయక్ కేసు నమోదు చేశారు.



స్వాతి (ఫైల్)

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి



సంఘటనా స్థలంలో ద్విచక్రవాహనం, కారు

- మరో ఇద్దరికి గాయాలు

నందికొట్కూరు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొనడంతో ఒక విద్యార్థి మృతి చెందాడు. మరో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలైన ఘటన నందికొట్కూరులో గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, బాధితుల వివరాల మేరకు.. నందికొట్కూరు పట్టణానికి చెందిన అబ్దుల్లా(13), లక్ష్మీకాంత్, కుమార్ వేర్వేరు పాఠశాలల్లో చదువుతున్నాడు. పట్టణంలోని ఓ ట్యూషన్‌లో ఒకరికొకరు పరిచయమయ్యారు. అయితే అబ్దుల్లా ఇస్మాయిల్ అనే వ్యక్తిని బైక్ రైడ్‌కు వెళ్లేందుకు లక్ష్మీకాంత్‌ను పిలిచాడు. దీంతో లక్ష్మీకాంత్ తన స్నేహితుడైన కుమార్‌ను కూడా వెంట తీసుకెళ్లాడు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న 340-సి జాతీయ రహదారిపైకి గురువారం రాత్రి 10 గంటల ప్రాంతంలో స్కూటీపై బైక్ రైడ్‌కు వెళ్లారు. దీంతో బాలురు ద్విచక్ర వాహనం ఎన్‌హెచ్ ఏఐ అధికారుల వాహనాన్ని ఢీ కొంది. దీంతో అబ్దుల్లా అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలపాలైన లక్ష్మీకాంత్, కుమార్‌లను కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రాంగ్‌రూట్‌లో వచ్చిన ఎన్‌హెచ్‌ఏఐ అధికారి వాహనం, పిల్లల స్కూటీని ఢీ కొందని అబ్దుల్లా తల్లిదండ్రులు రహంతుల్లా, రిజ్వాన ఆరోపిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.



అబ్దుల్లా(ఫైల్)

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

కర్నూలు లీగల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు పారా లీగల్ వలంటీర్లు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి కోరారు. శుక్రవారం స్థానిక న్యాయ సేవా సదన్ భవనం లో జరిగిన పారా లీగల్ వలంటీర్ల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లా డారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ ఎం.వెంకట హరినాథ్ మాట్లాడుతూ పారా లీగల్ వలంటీర్లు కక్షిదారులకు అవసరమైన న్యాయ సహాయాన్ని అందించడంలో సంధాన కర్తలుగా వ్యవహరిస్తారన్నారు. కార్యక్రమంలో పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

చెట్టు విరిగి పడి విద్యార్థినులకు గాయాలు

సి.బెళగల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోలకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెట్టు విరిగి పడి విద్యార్థినులకు గాయాలయ్యాయి. సైన్సు డే జరుపుకుంటుండగా ఉన్నపాటున పెద్దఎత్తున గాలిలేసింది. దీంతో స్టేజి మీద బాలికలపై చెట్టు పూర్తిగా లేచి పడటంతో ఏడుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. అంబులెన్సు ద్వారా కొందరిని మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్ కారులో కొందరిని కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయాపాలైన వారిలో శ్రీలేఖ 8వ తరగతి, ఇందు 9వ తరగతి, శ్రీలత 7వ తరగతి, వీరతేజ 9వ తరగతి, విజయలక్ష్మి 8వ తరగతి, ఉమా 7వ తరగతి, కావ్య (7వ తరగతి) ఉన్నారు.



కర్నూలు పెద్దాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని



కాలు విరిగిన విద్యార్థిని



పాఠశాల ఆవరణలో విరిగిపడిన చెట్టు

ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

కర్నూలు క్రైం, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదిత్య నగర్‌లో నాగలక్ష్మి (40) అనే మహిళ తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాకు చెందిన నాగలక్ష్మికి 18 ఏళ్ల కింద కర్నూలులో ఆదిత్యనగర్‌కు చెందిన పార్థసారధి ఆచారితో పెళ్లి అయింది. వీరికి ఒక కూతురు, కొడుకు సంతానం. పార్థసారధి ఓ మెడికల్ కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. నాగలక్ష్మి బంగారు దుకాణంలో సేల్స్ మేనేజర్‌గా పని చేస్తోంది. గత కొద్ది కాలంగా పార్థసారధి తాగుడుకు బానిసై అప్పులు చేస్తుండటంతో తరచూ గొడవలు అయ్యేవి. ఇటీవల పార్థసారధి మద్యం తాగడం మానేశాడు. రెండు రోజుల కింద నాగలక్ష్మి హైదరాబాదులో ఉన్న తన తల్లి వద్దకు వెళ్లి తిరిగి గురువారం రాత్రి ఇంటికి వచ్చింది. పార్థసారధి తిరిగి మద్యం తాగి ఉండటం గుర్తించిన నాగలక్ష్మి మనస్తాపానికి గురై తన బెడ్‌రూములోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అర్ధరాత్రి తర్వాత పార్థసారధి ఆమె ఉరి వేసుకున్న విషయాన్ని గుర్తించి స్థానికుల సాయంతో ఆసుపత్రిలో చేర్పించారు. అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలిపారు. తల్లి శకుంతల ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మధుసూదన్‌గౌడు తెలిపారు.



మృతిచెందిన నాగలక్ష్మి

భూములను త్వరగా గుర్తించండి: ఆర్డీవో



అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో సందీప్ కుమార్

ఓర్వకల్లు, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): అటవీ శాఖ భూములను త్వరగా గుర్తించాలని ఆర్డీవో సందీప్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్ట ణంలోని బ్రాహ్మణపల్లె సమీపాన ఉన్న అటవీ భూములను ఆయన పరిశీలించారు. గ్రీన్‌కో సంస్థ 1900 హెక్టార్లు కావాలని దరఖాస్తు చేసు కోవడంతో ఆర్డీవోతోపాటు తహసీల్దార్ విద్యాసాగర్, సర్వేయర్ ఏడీ మునికన్నా, ఫారెస్టు అధికారులు ఆ భూములను పరిశీలించారు. ఆయన వెంట సర్వేయర్ శంకర్ మాణిక్యం, వీఆర్వోలు మోహన్‌రావు, జనార్దన్, గ్రీన్‌కో సంస్థ అధికారులు ఉన్నారు.

నేటి నుంచి లేపాక్షి ఎంపోరియంలో 'క్లియరెన్స్ సేల్స్'

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని లేపాక్షి ఎంపోరియంలో శనివారం నుంచి మార్చి 31 వరకు (నెలరోజులు) యానివల్ క్లియరెన్స్ సేల్స్ (తగ్గింపు ధరలతో ప్రదర్శనలు, విక్రయాలు) ఉంటాయని కర్నూలు లేపాక్షి ఎంపోరి యం ఇన్‌చార్జి మేనేజర్ బి. తిమ్మయ్య ఒక ప్రకటన లో తెలిపారు. రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ప్రజల్లోకి తమ ఉత్ప త్తులను మరింత చేరువగా తీసుకెళ్లడంతోపాటూ రానున్న ఉగాది, రంజాన్ పండుగలను పురస్కరించుకొని ఈ అమ్మకాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ క్లియరెన్స్ సేల్స్‌లో హస్తకళా ఉత్పత్తులపై, చేనేత వస్త్రాలపై 10 నుంచి 50 శాతం వరకు తగ్గింపు ఉంటుందని తెలిపారు. హస్తకళా ఉత్పత్తులైన కొండపల్లి, ఏటికొప్పాక, వైట్ మెటల్ బొమ్మలు, స్టోన్‌వేర్ ఫొటో ఫ్రేములు, బంజారా కళాకారుల క్రోచెట్ లేస్ వర్క్స్, రోజ్‌వుడ్ బొమ్మలు, వెల్‌వెట్ కార్పెట్లు, వైట్ వుడ్ బర్డ్స్, లెదర్ ల్యాంప్ షేడ్లు, బ్రాస్ అండ్ కాపర్ అలంకార వస్తువులు, స్పటిక రుద్రాక్షలు, పేపర్ మెష్‌లతోపాటూ చీరెలు, డ్రెస్ మెటీరియల్, నారా యణపేట, కలంకారీ, పోచంపల్లి, నారాయణవనం తదితర ప్రాంతా లకు చెందిన చేనేత వస్త్రాలు, కాశ్మీరీ శాలువలు ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శిస్తున్నట్లు ఆయన తెలిపారు. కర్నూలు లోని పెద్ద పోస్ట్ ఆఫీస్ ఎదురుగా 'లేపాక్షి ఎంపోరియం' మార్చి 31 వర కు ప్రతిరోజూ ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల వరకు పనిచే స్తుందని మేనేజర్ బి.తిమ్మయ్య తెలిపారు.

అట్టహాసంగా బండలాగుడు పోటీలు

గూడూరు, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గుడిపాడు గ్రామంలో శుక్రవారం అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు అట్టహాసంగా జరిగాయి. శుక్రవారం గూడూరు మండలం గుడిపాడులో బండలాగుడు పోటీలను జిల్లా టీడీపీ సీనియర్ నాయకుడు ఆర్ చంద్రా రెడ్డి, ఆర్‌సీ రంగారెడ్డిలు ప్రారంభించారు. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం బోగులాంబ జిల్లా ఇటిక్యాల మండలం సాతర్ల ఎస్ ఎస్ కెబుల్స్‌కు చెందిన ఎద్దులు మొదటి బహుమతి రూ.30వేలు, రెండో రెండో బహుమతి రూ.20వేలు ఎమ్మిగనూరు మం డలం దైవందిన్నె లక్ష్మీ నరసింహాకు చెందిన ఎద్దులు గెలుపొందాయి. అలాగే మూడో బహుమతిని రూ.15వేలు ఎమ్మిగనూరు మండలం నందవరం అంజనే యులుకు చెందిన ఎద్దులు, నాలుగో బహుమతిని రూ. 10వేలు నంద్యాల జిల్లా ఎస్ కొత్తూరు బి ఎస్ ఎస్ రెడ్డికి చెందిన ఎద్దులు, ఐదో బహుమతి రూ.5వేలు కోడుమూరు మండలం వర్కూ రు తలారి రామచంద్రకు చెందిన ఎద్దులు గెలుపొందాయి. దాతలు జిల్లా టీడీపీ సీనియర్ నాయకుడు ఆర్ చంద్రారెడ్డి, ఆర్‌సి రంగారెడ్డి, కురువ, వాల్మీకి, తెలుగు సంఘాల వారు విజేతలకు నగదు బహుమ తులు అందజేశారు. వాఖ్యా తగా వేమరెడ్డి వ్యవహరించారు.

ఏపీజీబీని కడపలోనే కొనసాగించాలి

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించా లని సీఐటీయూ పాతబస్తీ కార్యదర్శి విజయ రామాంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్త పెద్దమార్కెట్ వద్ద ఉన్న ఏపీజీబీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా రామాంజనే యులు మాట్లాడుతూ ప్రధా న కార్యాలయం కడపలోనే ఉండడానికి అన్ని రకాల అర్హతలు ఉన్నాయ న్నారు. ప్రధాన కార్యాలయాన్ని అమ రావతికి తరలించే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. నాయకులు అబ్దుల్ దేశాయ్, మహ్మద్, దూదేకొండ కుమార్ పాల్గొన్నారు.

అంకిత భావంతో పని చేస్తేనే గుర్తింపు

కర్నూలు అగ్రికల్చర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కష్టాల్లో ఉన్న రైతులకు అండగా నిలబడి.. వారిని లాబాల బాట పట్టించే విషయం లో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, మిగిలిన వాణిజ్య బ్యాంకులతో పోల్చితే ఎంతో ముందంజలో ఉందని ఈ విషయంలో బ్యాంకులో పని చేస్తున్న అధికారులు, సిబ్బందికి మంచి అవకాశాన్ని ఆ దేవుడు ఇవ్వ డం నిజంగా ఎంతో అదృష్టమని డీసీసీబీ జనరల్ మేనేజర్ రామాం జనేయులు అన్నారు. శుక్రవారం బ్యాంకులో పని చేస్తున్న అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రామ్మోహన్ పదవి విరమణ చేశారు. ఈ కార్యక్ర మంలో ఆయనను అధికారులు, సిబ్బంది సన్మానించారు. సీఈవో విజయకుమార్, డీజీఎంలు ఉమామహేశ్వరరెడ్డి, సునీల్ కుమార్, నాగిరెడ్డి, ఏజీఎం త్రినాథ్ రెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులకు సన్మానం

కర్నూలు క్రైం, పిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): సుదీర్ఘకాలం పోలీసు శాఖలో పని చేసి కానిస్టేబుళ్లు పదవీ విరమణ పొందడం అభినందనీ యమని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో పదవి విరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టే బుల్ బి.గం గాధరప్పను జిల్లా ఎస్పీ పూలమాలలు వేసి శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీ అడ్మిన్ హుశేన్ పీరా, ఏఆర్ అడిషినల్ ఎస్పీ కృష్ణమోహన్, ఏఆర్‌డీ ఎస్పీ భాస్కర్‌రావు, స్పెషల్ బ్రాంచ్ సీఐలు కేశవరెడ్డి, తేజమూర్తి, ఆర్‌ఐలు, జావేద్, నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

రుసుముల వసూలుకు అదనపు కౌంటర్

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): నగరంలో వ్యాపార, వాణిజ్య దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్‌కు సంబంధించి శుక్రవారం నగరపా లక కార్యాలయంలో పన్ను వసూలు కేంద్రం వద్ద జనం రద్దీ ఎక్కువగా ఉంటడంతో అధికారులు స్పందించి అప్పటికప్పుడు అదనంగా మరో కౌం టర్ ఏర్పాటు చేశారు. రాత్రి వరకు ట్రేడ్ లైసెన్స్ రుసుములను వసూలు చేశారు. పన్ను వసూలు కేంద్రాన్ని ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె. విశ్వేశ్వ ర్ రెడ్డి, మేనేజర్ ఎన్ చిన్నరాముడు పరిశీలించారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న కరస్పాండెంట్ పీబీవీ సుబ్బయ్య, నమూనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): నగరంలో ప్రభుత్వ బీఎడ్ కళాశాలలో శుక్రవారం జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్ ఆదినారాయణ రెడ్డి మా ట్లాడుతూ సీవీ రామన్ భావితరాలకు ఆదర్శప్రా యుడని అన్నారు. ఈసందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమం లో ప్రొఫెసర్లు దివ్య, భావన, సతీష్, డాక్టర్ పార్వతిదేవి, నాగలక్ష్మి, పక్కీరయ్య పాల్గొన్నారు.

● సాంకేతిక పరిజ్ఞానంతోనే భవిష్యత్తు ఉంటుందని ఉపకులపతి, ప్రొఫెసర్ డీవీఆర్ సాయిగోపాల్ అన్నారు. శుక్రవారం క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల, కేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలల్లో జాతీయ సైన్సు డే సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర్లు, ప్రిన్సి పాల్స్ ఇందిరాశాంతి, వీవీఎస్ కుమార్, ట్రిపుల్ ఐటీ ప్రొఫెసర్ సత్యబాబు, డీన్ నాగరాజు శెట్టి, వైస్ ప్రిన్సిపాల్ దేవికారాణి, వాజిద్, పద్మావతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

కర్నూలు ఎడ్యుకేషన్: స్థానిక మాధవీనగర్‌లోని రవీంద్ర ఇంగ్లీషు మీడియం స్కూల్, రెవెన్యూ కాలనీలో రవీంద్ర టాలెంట్ స్కూల్‌లో శుక్ర వారం కరస్పాండెంట్ పీబీవీ సుబ్బయ్య అధ్యక్షతన జాతీయ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్జున్ ప్లే స్కూల్స్ చైరన్ పి.ప్రదీప్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శారద, కోఆర్డినేటరుల అక్తర్ బేగం, సౌజన్య, అడ్మిన్ బాల తిరుపతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

● మానవుడి జీవితంలో సైన్స్ కీలక పాత్ర పోషిస్తుందని చిన్న పిల్లల పీడీయాట్రిక్ వైద్యురాలు విజయవాణి, క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్వర్ బాషా అన్నారు. శుక్రవారం మాధవీనగర్‌లోని నారా యణ పాఠశాలలో ప్రిన్సిపాల్ మహ్మద్ ఆల్తాఫ్ అధ్యక్షతన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏజీఎం రమేష్ కుమా ర్, కోఆర్డినేటర్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● స్థానిక కృష్ణానగర్‌లోని సర్వేపల్లి విద్యాసంస్థలో శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు కేపీ అరుణశ్రీ సీవీరామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను పరిశీలించారు.

● ఎన్‌ఆర్‌పేటలోని సంకల్‌బాగ్‌లో బాష్యం పాఠశాలలో రాయల సీమ జోన్ ఇన్‌చార్జి అనిల్, ప్రిన్సిపాల్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమానికి రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత హాజరయ్యారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సైన్స్ ప్రదర్శనలను ఆమె తిలకించారు.

● జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని కర్నూలులోని ఐఐఐటీడీఎం యూనివర్సిటీలో నిర్వహించిన జాతీయ సైన్స్ డే పోటీల్లో రవీంద్ర బాలికల పాఠశాల విద్యార్థినులు డ్యూయల్ పర్పస్ వీల్ చైర్, స్ట్రెచర్ బెడ్ ఫర్ హాస్పిటల్ అను అంశానికి ప్రథమ బహుమతి పొం దారు. విజేతలు 8వ తరగతి విద్యార్థులు ఎస్.ఆసీఫా, ఫిర్దోస్, జీఎస్ లిఖిత, పి.సమీరాబానులను తీర్చిదిద్దిన ఏటీఎల్ మాస్టర్ రమేష్ రంజిత్‌కు రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య, చైర్మన్ జీవీఎం మోహన్ కుమార్ అకడమిక్ అడ్వైజర్ డా.మమతా మోహన్, వైస్ చైర్మన్ వంశీధర్ అభినందనలు తెలిపారు.

● శ్రీలక్ష్మి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పదర్శించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కర్నూలు కల్చరల్: సమాజంలో రోజురోజుకూ పెరుగిపోతున్న మూఢ విశ్వాసాల నివారణకు ఒక్క సైన్సే ప్రధాన ఔషధంగా పనిచేస్తుందని మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జేవీ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నగరంలోని సోమప్పకాలనీలోని సంఘం కార్యాలయంలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జేవీ కృష్ణయ్య మాట్లాడుతూ 1930లో సర్ సీవీ రామన్ నోబెల్ బహుమతి సాధించిన తర్వాత గత 92 ఏళ్లుగా ఒక్క భారతీయ శాస్త్రవేత్త కూడా నోబెల్ బహుమతి సాధించలేక పోవడం బాధాకరమని చెప్పారు. అనంతరం సంఘం రాష్ట్ర కార్యదర్శి బి. నాగభూ షణం, నంద్యాలకు చెందిన హేతువాది హుస్సేన్ మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, విద్యావేత్తలు జయన్న, మాధవస్వామి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి

రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్



బ్రహ్మోత్సవాల ప్రచార పోస్టర్, ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న టీజీ వెంకటేశ్, గోకులం ప్రతినిధులు

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): నగర శివారు మామిదా లపాడులోని గోదా రంగనాథ స్వామి దేవస్థానం (గోదా గోకుల క్షేత్రం)లో మార్చి 2వ తేదీ నుంచి 8 వరకు నిర్వహిస్తున్న ఆలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ కోరారు. శుక్రవారం సంక ల్‌బాగ్‌లోని ఆయన నివాసంలో గోదా గోకుల క్షేత్ర ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల ప్రచార పోస్టర్లను, ఆహ్వాన పత్రికలను ఆయన గోకులం ప్రతినిధులతో కలిసి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేశ్ మాట్లాడుతూ గోకులంలో నిత్యం నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక, ధార్మిక కార్య క్రమాలు భక్తిభావనలు పెంపొం దిస్తున్నాయని, ఆ దిశగా ముందుకు పోతున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఆలయ కమిటీ వ్యవ స్థాపక అధ్యక్షుడు మారం నాగరాజ గుప్త మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్స వాలు త్రిదండి అష్టాక్షరీ సంపత్కు మార రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగను న్నాయని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు విశేష పూజలతోపాటు రాత్రి ఆదిశేష, కల్పవృక్ష, సూర్యప్రభ, చంద్రప్రభ, హనుమద్, గరుడ, గజ, హంస, సింహ, అశ్వ వాహనములపై శ్రీరం గనాథ స్వామివారి ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఉత్సవాల్లో వివిధ పూజలు, స్వామివారికి విశేష సేవలు చేసే వారు ఇటిక్యాల పుల్లయ్య, 988534 41977, పెరుమాళ్ల బాలసుధాకర్ సెల్ నెంబర్లను 94410 82836లలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో గోకులం సభ్యులు పాలాది సుబ్రహ్మణ్యం, మద్ది కుంట రాంభూపాల్‌రెడ్డి, ఇల్లూరి రామయ్య, వేముల రవిప్రకాశ్, శేషఫణి శెట్టి, గోవిందరాజులు, భూమా కృష్ణమోహన్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు సక్రమంగా అందించాలి

సి.బెళగల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): నిత్యావసర సరుకులు కార్డుదారులకు సక్రమంగా అందించాలని సివిల్ సప్లైస్ డీటీ నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని పోలకల్లు, సి.బెళగల్ గ్రామాల్లోని చౌకదుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట వీఆర్వోలు ఉన్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి భజన పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దాతలు

ఓర్వకల్లు, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): కాల్వబుగ్గ రామేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భ్రమరాంబ బుగ్గ రామేశ్వ రస్వామి భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి భజన పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ పోటీల్లో మొదటి, రెండు విజేతలు వరుసగా రావడంతో బొండ్లవానిపల్లె, పైపాలెం భజన బృందానికి రూ.45 వేల నగదును పంపిణీ చేశారు. మూడో విజేతగా నారపల్లె భజన బృందం రూ.15వేలు, పుల్లగుమ్మి భజన బృందానికి రూ.10వేలు, ఐదు, ఆరు రామతీర్థం, శంకరాపురం భజన బృందాలకు సరిసమానంగా రావడంతో రూ.15వేల నగదును అందజేశారు. కొచ్చెర్వు భజన బృందం రూ.7వేలు, గోపరాజుపల్లె భజన బృందం రూ.6వేలు, ఆర్ఎస్ గుత్తి భజన బృందం రూ.5వేలు, ప్రొద్దుటూరు భజన బృందం రూ.4వేలు, అల్లీనగరం భజన బృందం రూ.3వేలు, హలిగేర భజన బృందం రూ.2వేలు, రుద్రవరం భజన బృందం రూ.1000 నగదును కైవసం చేసుకున్నాయి. అలాగే ఉత్తమ హార్మోనిస్టుగా పసుపుల ఆచారి, ఉత్తమ తబలగా భరత్, ఉత్తమ గాయకుడు ఎల్లాగౌడులు నిలిచారు. వీరికి దా తలు వెంకటేశ్వరరెడ్డి, ఈవో మద్దిలేటి, వడ్డె సుబ్బయ్య, శ్రీనివాసరెడ్డి, అటెండర్ మద్దిలేటి, జీకే మద్దయ్యలు నగదును అందజేశారు. ఈ పోటీ లకు న్యాయ నిర్ణేతలుగా ఆకుల మహేష్, ఆకుల కొండయ్య, అర్చకులు కల్లె లక్ష్మీనారాయణ శర్మ, సుధాకర్, పాపారాయుడు వ్యవహరించారు.

సమస్యల పరిష్కారానికి కృషి: కమిషనర్



మురుగు కాలువలను పరిశీలిస్తున్న కమిషనర్ రవీంద్రబాబు

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): నగర పరిధిలోని కాలనీల్లో సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని కార్పొరేషన్ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. శుక్రవారం 46వ వార్డు నరసిం హారెడ్డి నగర్‌తోపాటు వివిధ కాలనీల్లో కమిషనర్ విస్తృతంగా పర్యటిం చారు. ఆయా కాలనీల్లో పూడికతీత పనులను, ధ్వంసమైన మురు గు కాలువలను, కేసీ కాలువ వద్ద రక్షణ వలయాన్ని పరిశీలించారు. వాటికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పైప్‌లైన్, కొళాయిల వద్ద లీకేజీలను అరికట్టాలన్నారు. వివిధ కాలనీల్లో మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని కమి షనర్ అధికారులను ఆదేశించారు. ముందుగా కలెక్టరేట్‌లోని అన్న క్యాం టీన్‌ను పరిశీలించారు. అదేవిధంగా నెహ్రూనగర్, పోస్టల్ కాలనీ, ఎస్టీబీసీ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఆయన వెంట కార్పొరేటర్ శ్రీనివాసరావు, డీఈఈ గంగాధర్, ఏఈ నాగజ్యోతి ఉన్నారు.

కర్నూలు జీజీహెచ్‌కు సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు



వైద్యులకు అవార్డును అందజేస్తున్న సూపరింటెండెంట్

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షల విషయంలో కర్నూలు జీజీహెచ్‌కు జాతీయ స్థాయిలో నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డును ప్రకటించింది. ఈ మేరకు కర్నూలు జీజీహెచ్‌లో హెచ్ఐవీ జనరల్ కేసులు, 26వేలు, గర్భిణులకు 11వేలు పరీక్షలను 2024లో రికార్డులో స్థాయిలో నిర్వహించారు. ఇందుకుగానూ కర్నూలు జీజీహెచ్‌లో ఐసీ టీసీకి 5 స్టార్ క్వాలిటీ స్టాండెంట్ అవార్డు, పీపీ టీసీటీ 5 స్టార్ క్వాలిటీ స్టాండెడ్ అవార్డును ప్రకటించి ఏపీ శాక్స్‌కు పంపించింది. ఏపీ శాక్స్ పంపించిన జాతీయ స్థాయి అవార్డులను కర్నూలు జీజీహెచ్ సూపరిం టెండెంట్ కె.వెంకటేశ్వర్లు, తన చాంబ రులో ఐసీటీసీ ఇన్‌చార్జి డాక్టర్లు హరిత, శరణ్య, ఎస్ఆర్ఎల్ ఇన్‌చార్జి సోనియారాణి, ఐసీటీసీ ఇన్‌చార్జి చక్రపాణిలకు అందజేశారు.

68 ఏళ్ల వృద్ధుడికి అరుదైన శస్త్ర చికిత్స

● వైద్యులను అభినందించిన సూపరింటెండెంట్

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ఓర్వకల్లుకు చెందిన 68 ఏళ్ల స్వామన్నకు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. స్వామన్న గత నెల 4వ తేదీన తీవ్రమైన కడుపు నొప్పి, వాంతులు, బరువు తగ్గడం లక్షణాలతో గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో అడ్మిషన్ పొందారు. రోగికి పిత్తనాళం నుంచి పేగులకు ఏర్పడిన అసాధారణ కనెక్షన్ (కోలిడోకోడయోడినల్ ఫిస్టులా) ఉన్నట్లు నిర్ధారించారు. ఈ కేసును జనరల్ సర్జరీ రెండో యూనిట్‌కు గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు రెఫర్ చేశారు. దీంతో సర్జరీ రెండో యూనిట్ చీఫ్ డా.రామకృష్ణ నాయక్ రోగికి ల్యాప్రోస్కోపిక్ ద్వారా కోలిడోకోడుయోడినల్ ఫిస్టులా మరియు కోలిడోకల్‌సిస్ట్ ఉన్నట్లు నిర్ధారించారు. దీంతో గత నెల 15వ తేదీన డా.రామకృష్ణ నాయక్, అసోసియేట్ ప్రొఫెసర్ డా.సబీరా, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.మన్సూర్ బాషా, డా.ప్రణీత్, హెచ్‌వోడీ డా.సర్జికల్ అంకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.బీసన్న, గ్యాస్ట్రో ఎంట్రాలజీ హెచ్‌వోడీ డా.జి.మోహన్ రెడ్డి, అనస్థీషియా ప్రొఫెసర్ డా.సుధీర్, అసి స్టెంట్ ప్రొఫెసర్ డా.సుమియా బృందం శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. శస్త్ర చికిత్సలో అంటుకున్న టిష్యూలను విడదీసి పిత్తనాళాన్ని చిన్న పేగుతో కలిపారు. ఈ సందర్భంగా సర్జరీ ప్రొఫెసర్ డా.రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్సకు బయటి హాస్పిటల్‌లో రూ.8 లక్షల దాకా ఖర్చు అవుతుందని అన్నారు. కర్నూలు జీజీహెచ్‌లో అన్ని సౌకర్యాలు ఉండటం వల్ల ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఉచితంగా నిర్వహించామన్నారు. కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాలుగు డిపార్టుమెంట్‌లు కలిపి ఇలాంటి ఆపరేషన్ చేసిన వైద్యులను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.హరిచరన్, సర్జరీ అసోసియేట్ ప్రొఫెసర్ డా.జయరాం, మెడిసిన్ హెచ్‌వోడీ డా.ఇక్బాల్ హుశేన్ పాల్గొన్నారు.



రోగితో కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్, వైద్యులు

గాడిచర్ల హరిసర్వోత్తమరావు సేవలు చిరస్మరణీయం

కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, గ్రంథాలయోద్యమ పితామ హుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు చేసిన సేవలు చిరస్మరణీ యమని విద్యాసంస్థల అధి నేత డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి కొనియా డారు. శుక్రవారం గాడిచర్ల వర్ధంతి సందర్భంగా పాతనగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆవరణలోని గాడిచర్ల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయానికి స్వచ్ఛమైన తాగునీటి కోసం రూ.50వేలు విలువ చేసే వాటర్ ఫిల్టర్ ఉచితంగా ఏర్పాటు చేసిన దాత కేవీ సుబ్బారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె. ప్రకాశ్, ఏపీఎస్పీ అసిస్టెంట్ కమాండెంట్ మహబూబ్‌బాషా, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు కేసీ కల్కూర, కేజీ గంగాధరరెడ్డి, గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు వాటర్ ఫిల్టర్ దాత డాక్టర్ కేవీ సుబ్బారెడ్డికి జ్ఞాపిక అందజేసి, పూలమాలలు, శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు వజ్రాల గోవిందరెడ్డి, ఎస్ బాషా, ఈశ్వరమ్మ, రాజు, మగ్బుల్ బాషా, సుదర్శన్, రేణుక పాల్గొన్నారు.

ఉద్యోగులను నిరాశ పరిచిన బడ్జెట్: ఏపీటీఎఫ్

కర్నూలు ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఉద్యోగులకు సంబంధించిన వేతన సవరణకు సంబంధించి ఎటువంటి నిధులు కేటాయించకపో వడం ఉద్యోగుల్లో తీవ్ర నిరాశ నింపిందని ఏపీటీఎఫ్ అధ్యక్ష, ప్రధా న కార్యదర్శులు ఇస్మాయిల్, మరియానందం శుక్రవారం తెలిపారు. 12వ వేతన సవరణకు సంబంధించి ఇప్పటికే రెండేళ్లు ఆలస్య మైనప్పటికీ ఎన్నికల ముందు ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని పట్టించు కోవడంలేదన్నారు.

కర్నూలు అర్బన్: బ్రహ్మణ కార్పొరేషన్‌కు రూ. 345.45 కోట్ల నిధులు కేటాయించడం హర్షణీయమని బ్రహణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వెంకటరామరాజు అన్నారు. త్వరలో కార్పొరే షన్‌కు నిధులు బదిలీ చేసి అన్ని పథకాలను ప్రారంభిం చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా సీఎం చంద్రబాబుకు వెంకటరామరాజుతోపాటు రాష్ట్ర నాయకులు కృష్ణ మూర్తి, వసంత కుమార్ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

● నాయీ బ్రహ్మణుల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర నాయీ బ్రహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పాలక వీటి విజయకుమార్ అన్నారు. ప్రభుత్వం బడ్జెట్‌లో ఆదరణ పథకానికి రూ. 1000 కోట్లు, నాయీబ్రహ్మణ సెల్యూన్ షాపులకు ఉచిత విద్యుత్ 150 యూ నిట్లు ఉండగా దాన్ని 200 యూనిట్లు పెంచారన్నారు.

కర్నూలు కల్చరల్: బడ్జెట్‌లో బీసీ కార్పొరేషన్‌లోని అన్ని సంఘాలకు కలిపి రూ.345.45 కోట్లు నిధులు కేటాయించారని, ఆ నిధులు పాత పెండింగ్ బిల్లులకే సరిపోయేట్టు ఉన్నాయని నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సండేల్ చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బడ్జెట్‌ను రూ.500 కోట్ల వరకు పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు.

సీఐటీయూ సమావేశాలను జయప్రదం చేయండి

కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ఎండీ అంజిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం కేకే భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో ఏప్రిల్ 12, 13, 14 తేదీల్లో జరిగే సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను విజయ వంతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. పీఎస్.రాధాకృష్ణ, నరసింహలు, సాయిబాబు పాల్గొన్నారు.

హెడ్‌నర్సుకు సన్మానం



హెడ్ నర్సును సన్మానిస్తున్న అధికారులు, నర్సింగ్ సిబ్బంది

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో 20 ఏళ్లకు పైగా రోగులకు విశేష సేవలందించిన సీనియర్ హెడ్ నర్సు వై.కాంతమ్మను ఏపీ గవర్నమెంటు నర్సెస్ అసోసియేషన్ ఘనంగా సన్మానించారు. శుక్రవారం కర్నూలు జీజీహెచ్‌లోని ధన్వంతరీ హాలులో పదవి విరమణ చేస్తున్న హెడ్ నర్సు కాంతమ్మ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సిందూ సుబ్రహ్మ ణ్యం, నర్సింగ్ సూపరింటెండెంట్ ఎస్పీ సావిత్రీబాయి, గ్రేడ్-2 నర్సింగ్ సూ పరింటెండెంట్ జి.విమలమ్మ, అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు ఎం.లీలావతి, సి.బంగారి సన్మానించారు. కార్యక్రమంలో అసోసి యేషన్ జిల్లా కోశాదికారి ఎన్.లక్ష్మీనరసమ్మ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి.శాంతిభ వాని, ఈసీ సభ్యులు యుఎం శాంతిలత, సోమేశ్వరి, కృష్ణ వేణి, హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

వాలీబాల్ విజేత హైదరాబాదు జట్టు

ఓర్వకల్లు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): కాల్వబుగ్గ రామేశ్వరస్వామి మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసి అంతర్రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ పోటీలను టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్, టీడీపీ యువ నాయకుడు గౌరు జనార్దన్ రెడ్డి ప్రారం భించారు. ఈ పోటీలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి 18 జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. మొదటి విజేతగా హైదరాబాదు జట్టు నిలిచి రూ.50వేల నగదును దాత శివారెడ్డి అందజేశారు. రెండో విజేతగా గుల్బ ర్గా జట్టు నిలిచి రూ.40వేల నగదును దాత అపర్ణ అందజేశారు. మూడో విజేతగా కడప జిల్లా జట్టు గెలుపొందగా రూ.30వేల నగదును దాత మదుసూదన్‌గౌడు వాల్మీకి మోహన్‌రావు, నాలుగో విజేత బెంగళూరు జట్టు నిలిచి రూ.30వేల నగదును దాత వడ్ల నాగేంద్ర, 5వ విజేతగా ఈ.తాండ్రపాడు నిలిచి రూ.10వేలు నగదును దాత రమ్యకిరణ్ అంద జేశారు. 6వ విజేతగా కర్నూలు జట్టు నిలిచి రూ.5వేల నగదును ప్రవీణ్ కుమార్ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కేవీ మధు, బజారు, గొల్ల నాగరాజు పాల్గొన్నారు.

దళారులను నమ్మొద్దు

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ఉద్యోగాల కోసం దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టిన రసమ్మ శుక్రవారం తెలిపారు. కర్నూలు మెడికల్ కాలేజీ, స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్‌లోని వివిధ కేటగిరీలో పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ల విషయంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎటువంటి అపోహలకు గురికావద్దన్నారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల ను సదరు యూనివర్సిటీలకు పంపి వెరిఫికేషన్ కూడా చేస్తామ న్నారు.

వైద్యులు అందుబాటులో ఉండాలి

సి.బెళగల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): వైద్యులు ప్రజలకు అందు బాటులో ఉండాలని ఎంపీడీవో రాణెమ్మ అన్నారు. శుక్రవారం సి.బెళగల్, పోలకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఎంపీడీవో వెంట సూపరింటెండెంట్ శ్రీనివాసులు, సర్పంచులు, ఎంపీ టీసీలు ఉన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

దేవనకొండ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తెర్నేకల్ జెడ్పీ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి, విశ్రాంత ఐపీఎస్ అధికారి యం.నారాయణ రూ.75 వేలు విరాళం ఇచ్చారు. గతంలో పాఠశాల విద్యార్థులతో ముకాముఖి నిర్వహించగా, విద్యార్థులు పాఠశాలలోని సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. స్పందించి విరాళమిచ్చినట్లు హెచ్ఎం కృష్ణమూర్తి తెలిపారు

జాతరను జయప్రదం చేయండి

ఆస్పరి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తొగలుగల్లు గ్రామంలో ఈ నెల 3నుంచి 5వరకు నిర్వహిం జాతరను జయప్రదం చేయాలని సర్పంచ్ ఆంజనేయ యాదవ్, ఈరన్న ఆచారి శుక్రవారం కోరారు. 3వ దీన పూజలు రాత్రి పల్లకి సేవ, 4న ఉదయం 10 గంటల నుంచి 11:30 నిమిషాల వరకు కల్యాణం జరుగుతుంది. రాత్రి నందికోల, 5న రథోత్సవం ఉంటుదన్నారు.

బాధితులకు బీజేపీ నాయకుల పరామర్శ



బాధితులను పరామర్శిస్తున్న నాయకులు

ఆదోని టౌన్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): పట్టణలోఓని విజయనగర కాలనీ అగ్ని ప్రమాద బాధితులను శుక్రవారం బీజేపీ నాయకులు పరామర్శించారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయకృష్ణ, మాజీ కార్యదర్శి శ్రీనివాస్ ఆచారి మాట్లాడుతూ, ఎమ్మెల్యే పార్థసారథి ఆదేశాల మేరకు తాత్కాలిక సాయంగా నిత్యవసర వస్తువులు, కొంత నగదు ఇచ్చామని తెలిపారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి సాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమాకాంత్, సీనియర్ నాయకులు నాగేంద్ర, వాల్మీకి సాయి ప్రసాద్, శ్రీకాంత్, రసూల్, అనిల్, తిరుమల్, కాశి, కృష్ణ పాల్గొన్నారు.

పరీక్ష అట్టలు, పెన్నుల అందజేత



పరీక్ష సామగ్రి అందజేస్తున్న గిడ్డయ్య, నాయకులు

ఆస్పరి, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కైరుప్పల గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య ఆధ్వర్యంలో బండమీద వెంకటేశ్వర్ల జ్ఞాపకార్థం సేవా సమితి నాయకులు పరీక్ష అట్టలు, పెన్నులు అందజేశారు. గిడ్డయ్య మాట్లాడుతూ విద్యార్థులకు పదో తరగతి కీలకమని, మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతి ఇస్తామన్నారు.

నిధుల కేటాయింపు అభినందనీయం

ఆదోని టౌన్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బడ్జెట్‌లో ముస్లింల రూ.5,434 కోట్లు కేటాయించడం అభినందనీయమని మైనార్టీ సమితి కార్యదర్శి నూర్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం మాట్లాడుతూ హామీ మేరకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు.

ముగిసిన అంగన్‌వాడీ ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్, అధికారులు

ఆదోని రూరల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): డివిజన్‌లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్, ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు పూర్తయ్యాయి. శుక్రవారం కార్యాలయంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఐసీడీఎస్ పీడీ నిర్మల దేవి, డిప్యూటీ డీఎంహెచ్‌వో సత్యవతి, సీడీపీవోలు ఉమామహేశ్వరి, సఫారున్నీసా బేగం, నాగమణి అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. ఆరు అంగన్‌వాడీ పోస్టులకు 25మంది దరఖాస్తు చేసుకోగా, 23మంది ఇంటర్వ్యూకు హాజరైనట్లు, అలాగే 40 ఆయా పోస్టులకు 174 మంది దరఖాస్తు చేసుకోగా, 54 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి

ఆదోని టౌన్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన 18వ వార్డు కౌన్సిలర్ చిన్నాను బీజేపీ దక్షిణ మండల ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేయడంతో శుక్రవారం సన్మానించారు.



చిన్నాను సన్మానిస్తున్న నాయకులు

తనపై నమ్మకంతో ఎమ్మెల్యే పార్థసారథి తనను దక్షిణ మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. కౌన్సిలర్ వెల్లల లలితమ్మ, చిన్న పెండెకల్ సర్పంచ్ చిలక జయరాం, ఢణాపురం సర్పంచ్ చంద్రశేఖర్, కల్లుపోతుల సురేష్, రంగన్న యాదవ్, వెల్లల మధుసూదన్ శర్మ, రాజా పాల్గొన్నారు.

రేపటిలోగా పంట నమోదు చేసుకోవాలి

మద్దికెర, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): రబీ పంటల వివరాలను మార్చి2లోగా ఈకేవైసీ చేయించాలని ఏవో రవి సూచించారు. శుక్రవారం మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే 20 వేల ఎకరాలకు ఈకేవైసీ చేయించామన్నారు. 6వేల మంది రైతులు ఉన్నారనీ, వారందరికీ విశిష్ట సంఖ్య గుర్తింపు కార్డులు ఇస్తామని తెలిపారు. రైతులు సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించాలన్నారు. రైతులకు వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. సిబ్బంది జాకీర్, ఆనంద్ ఉన్నారు.

పత్తికొండను సస్యశ్యామలం చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు
- హంద్రీనీవా నీటికి ఎమ్మెల్యే జలహారతి



జలహారతి ఇస్తున్న ఎమ్మెల్యే శ్యాంబాబు

పత్తికొండ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా మార్చడమే లక్ష్యమని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. పత్తికొండ చెరువుకు చేరుకున్న హంద్రీనీవా నీటికి ఎమ్మెల్యే శుక్రవారం జలహారతి ఇచ్చారు. హంద్రీనీవా నీటితో 68 చెరువులను నింపాలని తనతండ్రి కేఈ క్రిష్ణమూర్తి గత టీడీపీ హయాంలోనే ప్రతిపాదనలు తయారు చేసి నిధులను మంజూరు చేయించార న్నారు. అప్పటికే 60 శాతం పనులను కూడా పూర్తిచేశారన్నారు.

అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం చెరువులకు నీటి అంశాన్ని పట్టించుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో హడావుడిగా పనులు పూర్తిచేసి ప్రారంభించినా చెరువులకు చుక్కనీరు చేరలేదన్నారు. తిరిగి అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, నియోజకవర్గంలోని చెరువును నీటితో నింపుతోందన్నారు. 68 చెరువులకు నీరు నింపే ప్రతిపాదనలు ఎనిమిదేండ్లకు అమల య్యాయన్నారు. వర్షాధారంపై ఆధారపడ్డ పత్తికొండ నియోజకవర్గంలో వ్యవసాయ, తాగునీటి అవసరాల కోసం హంద్రీనీవా నీటిని తరలించుకునేందుకు మరిన్ని ప్రాజెక్టులను తెచ్చేందుకు సిద్ధమవుతున్నామని అన్నారు. త్వరలోనే ప్రాజెక్టుల వివరాలు వెల్లడిస్తామన్నారు. సాంబశివారెడ్డి, ప్రమోద్‌కుమార్‌రెడ్డి, తిరుపాల్, శ్రీదర్‌రెడ్డి, పుండుకూర్‌బ్రహ్మయ్య, తిక్కరమేష్ , రైతులు, హంద్రీనీవా అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అధికారులకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో సమావేశం నిర్వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తాగునీటి పథకాలలను ఎమ్మెల్యేకు వివరించారు. నియోజకవర్గంలో ఎక్కువగా బోర్లపై ఆదారపడ్డ నీటిపథకాలే ఉన్నాయని, అవి ఎండిపోతే ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో రోడ్లు, కాలువలను నిర్మిస్తున్నామని, పారిశుధ్య పనులు చేయించాలన్నారు. వలసల నివారణ చర్యలను ఉపాధి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు నమ్మకముంచి ఎమ్మెల్యేగా గెలిపించారని నమ్మకాన్ని నిలబెట్టాలని, అధికారుల సహకారం అవసరమన్నారు. ఆర్డీవో భరత్‌నాయక్, డీఎల్‌డీవో అనూరాద, డీఎల్‌పీవో వీరభద్రప్ప, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలను పూర్తి చేయాలి

ఆదోని రూరల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఇంకుడు గుంతల నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పద్మజ సూచించారు. శుక్రవారం కార్యాలయంలో మండలాల డీఈలు, ఎఈలతో సమావేశం నిర్వహించారు. వేసవి సమీపిస్తోందని తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. తాగునీటి సమస్య ఉన్న గ్రామాలను ముందుగా గుర్తించి, ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలని సూచించారు. ఆదోని డీఈ సాంబయ్య, ఎఈలు మధు ఆచారి, నాగమల్లయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పద్మజ

పోసాని అరెస్టు సక్రమమే

మద్దికెర, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): సినీ నటుడు, రచయిత పోసాని కృష్ణ మురళి అరెస్టు సక్రమమేనని టీడీపీ నాయకులు జి.ధనుంజయుడు, శివప్రసాద్ యాదవ్ శుక్రవారం అన్నారు. వైసీపీ నాయకులు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి లోకేశ్‌ను, మహిళలను, కుటుంబ సభ్యులను సైతం అసభ్యపదజాలంతో దూషించారని గుర్తు చేశారు. వారిని జగన్ ఆనాడే మందలించి ఉంటే రాష్ట్రంలో ఈ పరిస్థితి దాపురించి వుండేది కాదన్నారు. ఈ కార్యక్రమంలో మదనంతపురం శ్రీనివాసులు,సంజప్ప, లింగమయ్య, ఉన్నారు.

ఘనంగా టైలర్స్ డే



పత్తికొండలో ర్యాలీ నిర్వహిస్తున్న టైలర్లు

పత్తికొండ టౌన్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో శుక్రవారం టైలర్ల వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు. నవ్యాంధ్ర టైలర్ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఆర్‌అండ్‌బీ గెస్టుహౌస్ నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, నాలుగు స్థంభాల కూడలిలోని టైలర్ల స్థూపం వద్ద జెండా విష్కరణ చేశారు. టైలర్ల కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. రంగన్న తిక్కప్ప, తిక్కస్వామి పాల్గొన్నారు.

టైలర్లకు ప్రభుత్వం చేయూత

దేవనకొండ: టైలర్ల అభివృదికి ప్రభుత్వం చేయూత ఇస్తుందని టీడీపీ నాయకుడు బడిగింజల రంగన్న అన్నారు. స్థానిక మూగితాత పంక్షన్‌హాల్‌లో టైలర్స్ డే నిర్వహించారు. టైలర్ల సంఘం కోసం రంగన్న 1.5సెట్ల స్థలాన్ని విరాళంగా రిజిస్ట్రేషన్ పట్టా అందజేశారు. కరీం బాషా, ఇబ్రహీం ఆయను సన్మానించారు.

సైన్స్ మన జీవితంలో భాగం

- ఆదోని, పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో జాతీయ సైన్స్‌డే
- నమూనాలను ప్రదర్శించిన విద్యార్థులు



ఆదోని నెహ్రూ మెమోరియల్ పాఠశాలలో..



దేవనకొండ : తెర్నేకల్లు జడ్పీ పాఠశాలలో



తుగ్గలి : జొన్నగిరి జడ్పీ పాఠశాల విద్యార్థుల ప్రదర్శన

ఆదోని అగ్రికల్చర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): సైన్స్ మన జీవితంలో భాగమని విశ్రాంత సైన్స్ ఉపాధ్యాయుడు, జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత రామయ్య అన్నారు. పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల్లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. నెహ్రూ మెమోరియల్ పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు నివాళి అర్పించారు. రామయ్య మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం లేకుండా జీవితాన్ని ఊహించలేమన్నారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. అనంతరం విద్యార్థులు వివిధ అంశాలపై ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రహల్లాద, శ్యామలా, సువేదా రేణుక, రాధా, ఆనంద్ బసవరాజు, రాముడు పాల్గొన్నారు.

ఆర్‌ఆర్‌లేబర్ కాలనీ పురపాలక పాఠశాలలో

హెచ్ఎం రమేష్ నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శన ఆకట్టుకుంది. మానవ శరీర నిర్మాణం, గ్లోబల్ వార్మింగ్, జీవన ఎరువులు, పలు అంశాలపై విద్యార్థులు వివరించారు.

మిల్టన్ గ్రామర్ పాఠశాలలో.

కరస్పాండెంట్ హెచ్ రమేష్ బాబు ప్రిన్సిపాల్ నాగరాజు ఆధ్వర్యంలో సైన్స్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

నేషనల్ విద్యాసంస్థల్లో

నేషనల్, జీఎస్ఆర్ పాఠశాలలో కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు సైన్స్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. సైన్స్ అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

ఆర్ట్స్ కళాశాలలో

వృక్ష శాస్త్ర విభాగంలో బీఎస్సీ బోటనీ విద్యార్థులు జీవ నత్రజని స్థాపన, బయోఫియల్, హైడ్రోపోనిక్, బీటీ పత్తి, ఆగ్రో బ్యాక్టీరియా, బయోలిప్పిక్, జన్యుమార్పిడి, గ్లోబల్ వార్మింగ్ వంటి అంశాలపై ప్రదర్శన ఏర్పాటు చేశారు. కళాశాల చైర్‌పర్సన్ విజయలక్ష్మీ, కరస్పాండెంట్ దైవాదినం రెడ్డి, ప్రిన్సిపాల్ మురళీమోహన్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పరిజ్ఞానం

మద్దికెర: విద్యార్థుల్లో పరిజ్ఞానం దాగి ఉందని ఎంఈవో రంగస్వామి, విద్యాసాయి కళాశాల ఎండీ వెంకటమాధవ్ అన్నారు. శుక్రవారం మద్దికెర, ఎం.అగ్రహారం గ్రామాల్లోని పాఠశాల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సైన్స్ పట్ల భయాన్ని పోగొట్టాలన్నారు. ప్రిన్సిపాల్ ఎర్రవలి రామాంజనేయులు, బాల సునీత తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ: సైన్స్‌తోనే మన మనుగడ ఆధారపడి ఉందని తెర్నేకల్ జడ్పీ పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి అన్నారు. విద్యార్దులు నమూనాలు తయారుచేసి ప్రదర్శించారు. విశ్వంలోని పరిణామాలు, మానవుల మనుగడపై విద్యార్థులు వివరించారు. ఉపాధ్యాయులు శ్రీనివాసులు, మధుబాబు, అనిల్, ఉస్మాన్, నబీరసూల్ పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్‌డే.

పత్తికొండ: పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో సైన్స్‌డేను శుక్రవారం ఘణంగా జరుపుకున్నారు. హెచ్ఎం మాలతి సీవీ రామన్ చిత్రపానికి నివాళి అర్పించారు.

పత్తికొండ: పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం భ్రమరాంబిక సీవీ రామన్‌కు నివాళులర్పించారు. సైన్స్ నమూనాలు ప్రదర్శించారు. సైన్స్ ఉపాధ్యాయులు పద్మజ, ఆరాధన, రాజశేఖర్, భారతి, శారద, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యం వెలికి తీసేందుకే సైన్స్‌ఫేర్..

ఆలూరు: విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్ ఫేర్‌లు దోహదపడతాయని కస్తూర్బా విద్యాలయ ఎస్‌వో సుహాసిని అన్నారు. శుక్రవారం సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.

సైన్స్ పరికరాలు అందజేస్తాం

తుగ్గలి: ప్రభుత్వ పాఠశాలలకు పరికరాలు అందజేస్తామని జియో కంపెనీ డైరెక్టర్ మానసరంజన్ బిశ్వాల్, మేనేజర్ రామ్మోహన్ సోమిరెడ్డి అన్నారు. శుక్రవారం జొన్నగిరి జడ్పీ పాఠశాలలో సైన్స్‌డే వేడుకల్లో జియో మైసూరు కంపెనీ ప్రతినిధులు సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ప్రభుత్వ విద్యార్థులు మేథస్సు కలిగి ఉన్నారని, ప్రతిభ కనబరిచినవారికి బహుమతులు అందజేస్తామన్నారు. ఇన్‌చార్జి హెచ్ఎం లావణ్య, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సీఆర్‌పీ నగేష్ ఉన్నారు.

పీఆర్సీకి కేటాయింపు లేకపోవడం అన్యాయం

ఆదోని అగ్రికల్చర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బడ్జెట్‌లో ఉద్యోగుల పీఆర్సీ అమలకు నిధలు కేటాయింపు లేకపోవడం అన్యాయమని ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షుడు నాగరాజు, కన్వీనర్ వీర చంద్రయాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి 20 శాతం నిధులు కేటాయించాలని కొఠారి కమిషన్ సూచించినా, కేవలం 9.88% కేటాయించడం భావ్యం కాదన్నారు. విద్యారగానికి రూ.31,805 కోట్లు మాత్రమే నిధులు కేటాయించారని ఇవి సరిపోవన్నారు. కనీసం 20 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు.. 2023 జూలై నుంచి అమలు చేయాల్సిన పన్నెండవ పీఆర్సీ 20నెలలు ఆలస్యమైందన్నారు. పీరీర్సీ ఐఆర్ కేటాయింపులపై స్పష్టత ఇవ్వకపోవడం ఉద్యోగులను నిరాశపరిచిందన్నారు. పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రకటకించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే వర్తింపచేయాలని కోరారు. లోక్యా నాయక్, ప్రహల్లాద, భీమరాజు, మారయ్య, శ్రీనివాసులు, విజయకుమార్, శ్రీరాములు, గంగానాయక్ పాల్గొన్నారు.

ఆప్కాస్ రద్దును విరమించుకోవాలి

ఆదోని అగ్రికల్చర్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): ఆప్కాస్ రద్దును రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు, ఐఎన్‌టీయూసీ నాయకులు దేవి శెట్టి ప్రకాష్, సీఐటీయూసీ పట్టణ ప్రధాన కార్యదర్శి పిఎస్ గోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం మంగళ ఆంజనేయ స్వామి కళ్యాణ మండపంలో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఓబీ నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. గత సమ్మెకాలంలో మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాన్ని అమలు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రథోత్సవం

వెల్దుర్తి/టౌన్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): వెల్దుర్తి సమీపాన బ్రహ్మగుండంలో కామేశ్వరీ సహిత బ్రహ్మేశ్వరస్వామి, గంగాదేవి, గౌరీదేవి ఉత్సవమూర్తుకుఉ శుక్రవారం రథోత్సవం నిర్వహించారు. గ్రామపెద్దలు బొమ్మన దశరథరామిరెడ్డి, మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్‌గౌడ్, మండలాధ్యక్షుడు బలరాంగౌడ్, యువనాయకుడు రమాకాంత్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులు రథాన్ని లాగారు. ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయగా, దాతలు ఉచితబస్సు సౌకర్యం కల్పించారు. సీఐ మధుసూదనరావు, ఎస్ఐ అశోక్ ట్రాఫిక్, శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట

- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్



మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్

ఆలూరు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర బడ్జెట్‌లో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యమివ్వడం హర్షణీయమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్లో అన్ని రంగాలకు ప్రాధాన్యం దక్కిందన్నారు. సాగు నీటి రంగానికి కేటాయింపుల వల్ల వెనుకబడిన ఆలూరులో వేదవతి ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎంను కోరతామన్నారు. వేదవతి ప్రాజెక్టు పూర్తి అయితే దాదాపుగా 80 వేల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేరుస్తూ తల్లికి వందనం అమలుకు బడ్జెట్ కేటాయించారన్నారు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి నియోజకవ వర్గ సమస్యలు ప్రస్తావించకుండా ఎవరో మాజీ ఎమ్మెల్యేలను, పోసాని మురళీ కృష్ణను అరెస్టు చేసినందుకు ప్రెస్‌మీట్‌లు పెట్టడానికే పరిమితమయ్యారని ఆరోపించారు. ప్రతిపక్ష హోదా కోల్పోయిన వైసీపీ ఎమ్మెల్యేలు కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరి కాదన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని చెప్పడంలో అర్థం లేదన్నారు. తప్పు చేసిన వారికి శిక్షలు తప్పవన్నారు. సమావేశంలో ఆలూరు బ్రాంచ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు కిష్టప్ప, కన్వీనర్, అశోక్, రాంనాథ్ యాదవ్, గిరి మల్లేష్ గౌడ్, తిమ్మయ్య, సురేంద్ర, నెమ్‌కల్ రవి యాదవ్, ముద్దు రంగ, కొమ్ము రామాంజినేయులు పాల్గొన్నారు.

అగ్రి ల్యాబ్‌లో విత్తన నాణ్యత పరీక్షలు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

- ల్యాబ్ ఇన్‌చార్జి దేవభూషణ్ కుమార్



ఆలూరు, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లో విత్తన నాణ్యత పరీక్షలు చేసి రైతులకు ప్రయోజనం చేకూరుస్తామని ల్యాబ్ ఇన్‌చార్జి దేవభూషణ్ కుమార్ తెలిపారు.

ప్రశ్న: అగ్రిల్యాబ్ ద్వారా రైతులకు అందిస్తున్న సేవల వివరాలేవి?

జవాబు: విత్తన, ఎరువుల నాణ్యతను పరీక్షిస్తాం

ప్రశ్న: విత్తన పరీక్షలను రైతులు ఎలా చేయించుకోవాలి?

జవాబు: రైతులు ముందుగా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించాలి. అక్కడి నుంచి రిపోర్టు ఆలూరులోని అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌కు వస్తుంది. వారం లోపు విత్తనాలను పరీక్షించి రిపోర్టును సంబంధిత గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలకే పంపుతాం.

ప్రశ్న: పురుగు మందులు, మట్టి నమూనా పరీక్షలు కూడా చేస్తారా?

జవాబు: ప్రస్తుతం కేవలం విత్తన నాణ్యత, ఎరువుల పరీక్షలు మాత్రమే చేస్తున్నాం. పురుగుల మందులు, మట్టి నమూనా పరీక్షలు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. అనుమతి వస్తే ఇక్కడ కూడా అన్ని పరీక్షలు చేసేందుకు అవకాశం ఉంటుంది.

జవాబు: ల్యాబ్‌లో ఎంతమంది సిబ్బంది ఉన్నారు? ఖాళీ పోస్టులు ఉన్నాయా?

జవాబు: ల్యాబ్‌లో మండల వ్యవసాయ అధికారి హోదాలో ఇన్‌చార్జి, సహాయ ఇన్‌చార్జి, వెటర్నరీ అసిస్టెంట్ ఉన్నారు. అటెండర్, వాచ్‌మెన్ పోస్టులు ఖాలీగా ఉన్నాయి.

ప్రశ్న: అగ్రిల్యాబ్ సేవలు పొందేందుకు రైతులు ఏమైనా రుసుం చెల్లించాలా?

జవాబు: అగ్రిల్యాబ్ ద్వారా అందించే సేవలన్నీ పూర్తిగా ఉచితం. రైతులు ఎవరికీ డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదు.

ప్రశ్న: గ్రామాల్లో రైతులకు అగ్రిటెస్టింగ్ ల్యాబ్ సేవలపై ప్రచారం చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి?

జవాబు: ల్యాబ్ ద్వారా రైతులకు అందించే సేవలపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తాం. సేవల వివరాలతో ఫ్లెక్సీల ద్వారా కార్యాలయం ముందు ఉంచుతాం.

ఎమ్మిగనూరు

● ఎమ్మిగనూరు ● మంత్రాలయం

ప్రహ్లాదరాయల వెండి రథోత్సవం



వెండి రథంపై ఊరేగుతున్న ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు వెండి రథంపై భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం అమావాస్యను పురస్కరించుకుని శ్రీమఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెండిరథాన్ని వివిధ పుష్పాలతో అలంకరించి, వేద పండితుల మంత్రోచ్ఛారణాలు, మంగళ వాయిద్యాల మధ్య ప్రహ్లాదరాయలను అధిష్టించి ఆలయ ప్రాంగణం చుట్టూ ఊరేగించారు. అనంతరం ఊంజలసేవ నిర్వహించారు.

రాఘవేంద్రస్వామి సన్నిధిలో పోస్టల్ డైరెక్టర్ ఆఫ్ జనరల్



శ్రీమఠం వద్ద పోస్టల్ డైరెక్టర్ ఆఫ్ జనరల్ జితేంద్ర గుప్తా

మంత్రాలయం, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం ఢిల్లీ పోస్టల్ డైరెక్టర్ ఆఫ్ జనరల్ జితేంద్ర గుప్తా శుక్రవారం రాత్రి కుటుంబ సమేతంగా రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు. గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పూజలు చేశారు. అనంతరం మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు మెమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. వీరి వెంట ఏఏవో మాధవశెట్టి, మేనేజర్లు వెంకటేష్ జోషి, శ్రీపతి ఆచార్, ఐపీ నరసింహమూర్తి, కర్నూల్ పోస్టల్ సూపరింటెండెంట్ జనార్దన్ రెడ్డి, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, మంత్రాలయం పోస్ట్‌మాస్టర్ వెంకటరామి రెడ్డి, రాఘవులు, నగేష్, రాగన్న, బసప్ప పాల్గొన్నారు.

సోమిశెట్టి ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి



కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడులను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లాలో నిర్మాణ రంగం అభివృద్ధి చెందుతుందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరుకు వచ్చిన కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడులను పాలకుర్తి తిక్కారెడ్డితో పాటు పలువురు టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడిన ఇబ్బందులను కూటమి ప్రభుత్వం తొలగించిందన్నారు. ప్రజలకు అవసరమైన రీతిలో పథకాలను రూపొందించిందన్నారు. కార్యక్రమంలో ఆదోని టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆప్కాస్ రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

ఎమ్మిగనూరు రూరల్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికులకు ఆప్కాస్ రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ తాలుకా అధ్యక్ష, కార్యదర్శులు తిమ్మగురుడు, వీరేష్, పట్టణ అధ్యక్షులు విజయేంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో మున్సిపల్ కార్మికులు 17 రోజుల పాటు సమ్మెను కొనసాగించినట్లు తెలిపారు. సమ్మె సందర్భంగా కార్మికులకు మేలు చేకూర్చే ఒప్పందాలు జరిగాయన్నారు. ఆ ఒప్పందాలను కూటమి ప్రభుత్వం అమలు చేయకుండా రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. సమావేశంలో దాదావలి, మల్లికార్జునగౌడు, రాజీవ్, ఖాజా, నరసింహులు, నాగరాజు, బాషా, రవి, సురేష్‌లు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

మంత్రాలయం, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం మండలంలోని చిలకలడోన అంగన్‌వాడీ కేంద్రం-1లో మెనూ పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు మారుతి డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రవేశ పెట్టిన మెనూను పాటించకపోవడం అధికారులు పట్టించుకోకపోవడానికి నిదర్శనమన్నారు. వెంటనే అంగన్‌వాడీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు, ఐసీడీఎస్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రాము, రఘు, రవి పాల్గొన్నారు.

ఉరుకుందలో అమావాస్య పూజలు

కౌతాళం, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో శుక్రవారం భక్తుల సందడి కొనసాగింది. అమావాస్య సందర్భంగా ఆలయ డిప్యూటీ కమిషనర్, ఈఓ విజయరాజు ఆధ్వర్యంలో స్వామి వారికి అమావాస్య సందర్భంగా లక్ష పుష్పార్చన సేవలు కొనసాగించారు. భక్తులు రూ.11,116లు చెల్లించి స్వామి వారికి పుష్పార్చన చేపట్టారు. భక్తులకు ఆలయంలోని అన్నదాన సత్రంలో ఉచిత అన్నదాన కార్యక్రమం చేపట్టారు. స్వామి దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఆర్టీసీ వారు ప్రత్యేక సర్వీసులను కొనసాగించారు.

మంచాలమ్మకు విశేష పంచామృతాభిషేకం

మంత్రాలయం, ఫిబ్రవరి 28.(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో వెలసిన గ్రామదేవత మంచాలమ్మ దేవతకు విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. శక్రవారం అమావాస్యను పురస్కరించుకొని మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్మలవిసర్జనం, క్షీరాభిషేకం, కుంకుమ సేవ, విశేష పంచామృతాభిషేకం చేసి పట్టుచీర, బంగారు, వెండి ఆభరణాలుతో పాటు వివిధ రకాల పుష్పాలు, ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.



మంచాలమ్మను వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన దృశ్యం

రసాభాసగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

● వైస్‌చైర్మన్, టీడీపీ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం

● అడ్డదిడ్డంగా వాదించిన వైస్‌చైర్మన్ నజీర్



కౌన్సిల్ సమావేశంలో వాగ్వాదం చేసుకుంటున్న వైస్‌చైర్మన్ నజీర్, టీడీపీ సభ్యులు

ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు మున్సిపల్ కౌన్సిల్ శుక్రవారం రసాభాసగా సాగింది. వైస్‌చైర్మన్ నజీర్, టీడీపీ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో చైర్మన్ డాక్టర్ రఘు అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. అజెండాలో పెట్టిన 34 అంశాలను సభ్యులు ఆమోదించారు. అటు తరువాత టీడీపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దయాసాగర్ మాట్లాడుతూ పట్టణంలోని వివిధ మార్కెట్ల జకాతి వేలాల్లో అక్రమాలు జరిగాయని ఇందులో వైస్‌చైర్మన్ నజీర్ పాత్ర ఉందని ఆరోపించారు. దీంతో అబద్ధాలు చెబుతున్నారని వైస్‌చైర్మన్ నజీర్ అనడంతో టీడీపీ సభ్యులు దయాసాగర్, రామదాసు గౌడ్, ఇసాక్, వాహీద్, అమాన్ తీవ్రంగా మండిపడ్డారు. చైర్మన్ డా రఘు కల్పించుకొని పట్టణ సమస్యల గురించి మాట్లాడామని చెప్పినా వైస్‌చైర్మన్ వితండ వాదం చేశారు. అందరు శాంతించాలని సమస్యలపై చర్చిద్దాని చైర్మన్ డాక్టర్ రఘు కోరడంతో టీడీపీ సభ్యులు కూర్చున్నారు. అయినప్పటికీ వైస్‌చైర్మన్ అలాగే మాట్లాడటంతో మరోసారి వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ సందర్భంలో ఐదో వార్డు సభ్యుడు అమాన్ మాట్లాడుతూ వైస్‌చైర్మన్ నజీర్‌ను కూర్చోమని చెప్పండి అనటంతో.. వైస్‌చైర్మన్ నజీర్ ఐదోవార్డు కౌన్సిలర్ అమాన్‌పై తీవ్రంగా మండిపడుతూ.. పేదలకు ఇచ్చిన ప్రభుత్వ పట్టాలను దొంగచాటుగా మార్చుకొని అమ్ముకుంటున్నారని, పేకాట స్థావరాలను నడుపుతున్నారని, నోరు జగ్రత్త పెట్టుకోవాలని ఐదో వార్డు కౌన్సిలర్ అమాన్‌ను హెచ్చరించాడు. దీంతో ఆగ్రహానికి గురైన టీడీపీ సభ్యులు అమాన్, ఇసాక్‌లు వైస్‌చైర్మన్ వైపు రావటంతో సమావేశంలో కొద్దిసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. చైర్మన్ సభ్యులకు మరోసారి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వటంతో ఫ్లోర్ లీడర్ దయాసాగర్ మరోసారి తాను చెప్పాలనుకున్న జకాతి అక్రమాలు, రూ. 23లక్షల బకాయిల గురించి లేవనెత్తటంతో వైస్ చైర్మన్ నజీర్ అడ్డు తగలటంతో సమావేశంలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. దీంతో చైర్మన్ డా రఘు బెల్ కొట్టి సమావేశాన్ని ముగించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, వైస్ చైర్మన్ దివ్యకళ, కౌన్సిలర్లు నాగేశప్ప, రాజారత్నం, సరోజమ్మ, రజిత, పూజిత, కేశవరెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

టైలర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి





ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు అందజేస్తున్న దివాకర్ రెడ్డి, గోనెగండ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న టైలర్స్ అసోసియేషన్ నాయకులు

ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): టైలర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి అన్నారు. టైలర్స్ డే సందర్భంగా శుక్రవారం ఎమ్మిగనూరు టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి తనయుడు దివాకర్ రెడ్డి, సంఘం అధ్యక్షులు నాగభూషణం, నాయకులు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఉరుకుందు, అమరేష్ పాల్గొన్నారు.

గోనెగండ్ల: కూటమి ప్రభుత్వం టైలర్ల అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలను ప్రవేశ పెట్టి వారిని అభివృద్ధి పరిచేలా చూడాలని గోనెగండ్ల మండల టైలర్స్ అసోసియేషన్ నాయకులు నజీర్ హమ్మద్, నరసింహగౌడ్ అన్నారు. శుక్రవారం టైలర్స్ డే సందర్భంగా మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆ సంఘం నాయకులు ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి టైలర్‌కు ప్రభుత్వం ఉచితంగా ఇళ్లు, ప్రభుత్వ పించన్, బ్యాంక్‌లో వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ముల్ల అబ్దుల్లఖాదర్, రంగన్న, కాశింసాహెబ్, ఖాజ, బాబు, నజీర్‌హమ్మద్, మల్లికార్జున, వెంకటేష్, జనార్ధన్ పాల్గొన్నారు.

నందవరం: నందవరంలో శుక్రవారం టైలర్స్ డే వేడుకలు మండల టైలర్ల సంఘం అధ్యక్షుడు వలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు తమ వర్తింప చేయాలని కోరారు.

ఎమ్మిగనూరు రూరల్: మండలంలోని బనవాసి జవహార్ నవోదయ విద్యాలయంలో శుక్రవారం సైన్స్ దినోత్సవాన్ని విద్యాలయం ప్రిన్సిపాల్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారని ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ చందిరన్, బసవరాజు, కృష్ణా, శిరీష, శివాజీ, రావు విద్యార్థులు పాల్గొన్నారు.

కోసిగి: మండలంలో ఉన్న అర్హులైన టైలర్లు అందరికీ ఇళ్ల స్థలాలు అందించి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని టైలర్లు యూనియన్ నాయకులు కృష్ణ, నర్సారెడ్డి, వీరేష్ కోరారు. శుక్రవారం టైలర్స్ డే సందర్భంగా బీరప్ప ఆలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం మండలంలోని టైలర్లు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రుద్రగౌడుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లేష్, తిక్కన్న, హరిక్రిష్ణ, రాజేష్, ఈరేష్, రాముడు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



గోనెగండ్లలో సీవీ రామన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

గోనెగండ్ల, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వేముగోడు గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులచే సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయించారు. సైన్స్ గొప్పతనాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నాగభూషణం, ఉపాధ్యాయుడు ఉస్మాన్, ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు: పట్టణంలో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ సైన్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. నారాయణ స్కూల్‌లో జరిగిన సైన్స్ డేకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు హాజరై చిన్నారులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను పరిశిలించారు. కార్యక్రమంలో నారాయణ ప్రిన్సిపాల్ సురేష్, జాకీర్, గిరి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ఫేర్: పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, గుడ్ షెప్పర్డ్, బాష్యం పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఎగ్జిబిషన్లను నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు వివిధ రకాల నమూనాలను రూపొందించి ప్రదర్శనలో ఉంచారు. గుడ్‌షెప్పర్డ్ స్కూల్‌లో చిన్నారులు జింక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలను తెలిపే నమూనాలను తయారు చేసి సందర్శకులకు వివరించారు. బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులు పలు రకాల సైన్స్ పరికరాల నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు కృష్ణమూర్తి, కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లోకేశ్ పర్యటనను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి

కోసిగి, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): శనివారం మంత్రాలయంలో గురువైభవోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి హాజరు కానున్న మంత్రి నారా లోకేశ్ పర్యటనను కోసిగి మండల ప్రజలు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు జయప్రదం చేయాలని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి, మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి అన్నారు. శుక్రవారం కోసిగిలోని ఎల్లెల్సీ గెస్టు హౌస్‌లో మండల కన్వీనర్ జ్ఞానేష్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ మంత్రాలయంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సారిగా వస్తున్న మంత్రి నారాలోకేశ్ పర్యటనను మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాడిగేని అయ్యన్న, వక్రాణి వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ తోవి రామకృష్ణ, నాడిగేని చిన్న తాయన్న, ఈరన్న, వీరేష్, నరసన్న, గాలెం వీరేష్, గవిగట్టు వీరయ్య, సొట్టయ్య, గౌస్, ఖలందర్, శివన్న పాల్గొన్నారు.

జనరంజకంగా బడ్జెట్

గోనెగండ్ల, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం 2025-26కు శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజకంగా ఉందని, బీసీ సంక్షేమం కోసం అధిక కేటాయింపులు చేసిందని రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. అన్నదాతసుఖీభవ, తల్లికివందనం, పథకాలకు బడ్జెట్‌లో కేటాయింపులలో కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధి ప్రదర్శించిదని తెలిపారు.

కార్మికులను ఆదుకోని బడ్జెట్: సీఐటీయూ



మాట్లాడుతున్న రాముడు

ఎమ్మిగనూరు టౌన్, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): కార్మిక వర్గాన్ని ఆదుకోలేని కేంద్ర బడ్జెట్ జీవో-2ను రద్దుపరచి మినిమం టైం స్కేల్‌ని అమలు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలోని ఇస్మాయిల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బి రామాంజనేయులు, మండల కార్యదర్శి రాముడు మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగిన కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో రూ. 50 లక్షల కోట్లు పైగా కేటాయించినప్పటికీ కార్మిక వర్గానికి స్కీం వర్కర్లు అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు, సర్వశిక్షా అభియాన్ కార్మికులకు అన్యాయమే జరిగిందన్నారు. కార్యక్రమంలో రంగన్న గౌడ్,బాషా, నాగలక్ష్మి, విజయలక్ష్మి, సుజాత, ఉరుకుందు పాల్గొన్నారు.

వలస కూలీ మృతి

గోనెగండ్ల, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): గోనెగండ్లకు చెందిన హుస్సేన్ గౌడ్(34) అనే వ్యక్తి గుంటూరులో మృతి చెందాడు. గ్రామంలో కూలీ పనులు లేక పోవడంతో బతుకు తెరువు కోసం కడుపు చేత పట్టుకొని గుంటూరు జిల్లా ఎన్నెగండ్ల మండలం గార్లదిన్నెలో మిరప పంటను కోసే పనులకు గాను గత నెల కుటుంబసభ్యులతో కలసి హుస్సేన్‌గౌడ్ వెళ్లాడు. అయితే శుక్రవారం రాత్రి పొలంలో పనులు ముగించుకొని తాను ఉన్న ఇంటి దగ్గరకు రాగానే గుండెపోటుతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

ఎస్టీ బిల్లును ఆమోదించాలి

మంత్రాలయం, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): దాదాపు 40 ఏళ్లుగా వాల్మీకి బోయలు పోరాటం చేస్తున్న ఎస్టీ బిల్లును కేంద్రం ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐక్య వాల్మీకి పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బి.లక్ష్మన్న అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 1956 నుంచి బోయలందరూ ఎస్టీలుగా ఉండేవారని గత రాజకీయ కుట్రల వల్ల ప్రాంతాలుగా విభజించి వాల్మీకులను బీసీలుగా చేశారన్నారు. 40 ఏళ్లుగా పోరాటం చేస్తున్నా నాయకులు పట్టించుకోవడం లేదన్నారు. అసెంబ్లీలో బిల్లు పాస్ కేంద్రానికి పంపారని, కేంద్రంలో ఎస్టీ బిల్లు పాస్ అయ్యేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు ప్రధాని నరేంద్రమోదీతో ఆమోదించేలా కృషి చేయాలని కోరారు. నాయకులు బీవి రవిచంద్ర, వరప్రసాద్, రాఘవేంద్ర, వెంకటేశ్, దుల్లయ్య, అంజి పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

కౌతాళం, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని ఎంపీపీ అమరేశ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో సుబ్బరాజు పదవి విరమణ పొందారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవోను వివిధ పార్టీల నాయకులు, అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో ఉరుకుంద దేవాలయం డిప్యూటీ కమిషనర్ విజయరాజు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సిద్ధారుడస్వామి రథోత్సవం

పెద్దకడుబూరు, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): పెద్దకడుబూరులో వెలసిన సిద్ధారుడస్వామి రథోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. గ్రామ పెద్ద రామలింగారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం అశేష జనవాహిని మధ్య స్వామివారి రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామకృష్ణారెడ్డి, రమాకాంతరెడ్డి, మధుసుదన్‌రెడ్డి, వైసీపీ నాయకులు ప్రదీప్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రవిచంద్రారెడ్డి, శివరామిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



రథోత్సవానికి హాజరైన జనం

గురుజాలలో హుండీ లెక్కింపు

నందవరం, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని గురుజాల రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం దేవదాయ శాఖాధికారి రాంప్రసాద్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. దాదాపు రూ 5,47,108 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఆదాయం పెరిగింది. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివారెడ్డి, పోలీసులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



హుండీ లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

అంగళ్లను తొలగించొద్దు

ఎమ్మిగనూరు టౌన్,ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : దళిత చర్మకారుల అంగళ్లను తొలగించొద్దని సీఐటీయూ పట్టణ కార్యదర్శి గోవిందు, ఆంథోని డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ పట్టణంలో చెప్పులు కుట్టుకొని జీవనం సాగిస్తున్న దళితుల బంకులను మున్సిపల్ అధికారులు తొలగించడం దారుణమన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ, కేవీపీఎస్ నాయకులు ఆనంద్ బాబు, రాజు పాల్గొన్నారు.

కొత్త చట్టాలను రద్దు చేయాలి

ఎమ్మిగనూరు టౌన్,ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలను రద్దు చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ఆసీఫ్, భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఏసేపు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచకుండా కార్మికులు ఎంతో కష్టపడి సాధించుకున్న హక్కులను కాలరాసి కొత్తగా లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికులకు రక్షణ లేకుండా చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో చిన్న, రాజు, జయన్న, ఎల్లప్ప, హనుమంతు పాల్గొన్నారు.

నిషేధిత భూమిలో పట్టాలు ఇవ్వొద్దు

పెద్దకడుబూరు, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): పెద్దకడుబూరులో నిషేధిత భూమిలో పట్టాలు ఇవ్వరాదని ఎఫ్ఆర్‌టీఐ జిల్లా కార్యదర్శి బొగ్గుల తిక్కన్న డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ గీతా ప్రియదర్శినిని కలిసి వినతిపత్రం అందజేశారు. పెద్దకడుబూరులోని సర్వే నెంబర్ 262/ఏ3 లో 3.30 సెంట్ల భూమిలో ఎలాంటి పట్టాలు ఇవ్వరాదన్నారు. ఈ భూమి శ్మశాన వాటికకు కేటాయించారన్నారు. కొంతమంది గృహాలు ఉన్నా అనర్హులు కొట్టాలు వేసుకొని కబ్జా యత్నంలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌టీఐ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి పల్లకోత్సవం



స్వామి వారి సన్నిధిలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్న బసప్ప

కౌతాళం, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎరిగేరి గ్రామ పొలిమేర కొండల్లో వెలసిన శ్రీపులిగట్టు అంజనేయస్వామి పల్లకోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. ప్రతి ఏడాది మాదిరిగానే శివరాత్రి పర్వదినం తరువాత అమావాస్య రోజున స్వామి వారి పల్లకి కొండ నుంచి గ్రామంలోకి చేరుతుంది. ఈ పల్లకోత్సవం శనివారం ఉదయం వరకు కొనసాగుతుంది. అంజనేయస్వామిని ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యుడు సీతారామరెడ్డి దర్శించుకున్నారు. వీరి వెంట టీడీపీ నాయకులు శ్రీరాములు, బసవరాజు, సిద్దు, పాల రహిమాన్, స్వాది సోమశేఖర్ ఉన్నారు.

ఘనంగా సరస్వతి పూజ



సరస్వతి పూజలో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం సరస్వతీదేవి పూజను ఘనంగా నిర్వహించారు. సరస్వతీదేవి చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించి పూజలు చేశారు. అలాగే పదో తరగతి విద్యార్థులకు వీడ్కో లు చెప్పారు. హెచ్‌ఎం కృష్ణమూర్తి మాట్లాడూతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతశిఖరాలను చేరాలన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి రూ.50వేలు విరాళం

కౌతాళం, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): ఉరుకుంద ఈరన్న స్వామి వారికి శుక్రవారం అమావాస్య రోజున ఓ భక్తుడు దేవాలయంలో చేపడుతున్న శాశ్వత అన్నదాన పథకానికి రూ.50వేలు విరాళం అందించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ విజయరాజు తెలిపారు. కర్నూలుకు చెందిన నున్న రాజేశ్వరి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకొని, అనంతరం అన్నదాన పథకానికి నగదును దేవాలయ కార్యాలయంలో అందజేసినట్లు తెలిపారు. ఆలయ సూపరిటెండెంట్ వెంకటేశ్వర్లు, ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు కోట్రేష్‌గౌడ్ ఉన్నారు.